# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:40 హైదరాబాద్, మంగవారం, 5 ఆగస్టు 2025 పేజీలు: 12 వెల: 1.00


## చలో దిల్లీ.. ప్రత్యేక రైలులో బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

చర్లపల్లి:ఆగస్టు 4: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ('చలో దిల్లీ' కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలులో దిల్లీ బయలుదేరారు. చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి జెండా ఊపి రైలును ప్రారంభించారు. వీరితో పాటు కాంగ్రెస్ శ్రేణులంతా దిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. బిల్లు ఆమోదించాలనే డిమాండ్‌తో ఈనెల 6న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు.

## నేటి భారతం...

విజయం వరించిందని విర్రవీగకు..
అపజయం ఎదురైందని కృంగిపోకు..
ఒక్కటి గుర్తుంచుకోండి
విజయం అనేది మాత్రమే అంతం కాదు..
అలాగే అపజయం అనేది చివరి మెట్టు కాదు..

అందుకే రోజుకు ఒక్కసారైనా
మీతో మీరు మాట్లాడుకోండి..
అప్పుడు ఎన్నెన్నో పరిష్కారాలు
మీకు దొరుకుతాయి..
అంతే కాదు మీరు ఒక గొప్ప వ్యక్తితో
మాట్లాడే అవకాశం కోల్పోతారు..

ఎందుకంటే మీకంటే గొప్ప వ్యక్తి
ఈ లోకంలో ఎవరూ ఉండరు..

- స్వామి వివేకానంద..

భారత శక్తి®

## మీరు భయపడ్డారా

# అంతే సంగతులు..



## ( సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని రాచి రంపాన పెడతారు.. )

- రోజు రోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు..
- యువత, వృద్దులు, మహిళలే టార్గెట్..
- రక రకాల పేర్లతో ఏమారుస్తారు..
- లేని సుఖం కోసం అర్రులు చాచే వాళ్ళు వీరి వలలో చిక్కుకుంటారు..
- ముఖ్యంగా ప్రభుత్వ పథకాల ఆశచూపి మోసం చేస్తారు..
- కొత్తగా డిజిటల్ అరెస్ట్ అనే కొత్త పంథాను అను-సరిస్తున్నారు..
- నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు ఈ నేరాలకు పురిగొల్పుతున్నాయి..
- ఒక్కసారి వీరి వలలో చిక్కుకున్నారా ఇక బయటకు రాలేరు..
- కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే తప్పించుకోవచ్చు..
- ఎలాంటి అనుమానం వచ్చినా పోలీసులను సంప్రదించండి..
- ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ వారు అందిస్తున్న ప్రత్యేక కథనం..



12లో

ఈజీ మనీ.. సులువుగా డబ్బు సంపాదించాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ పెరిగిపోతోంది.. ఎలాంటి కష్టం చేయకుండానే చేతిలో డబ్బులు వచ్చి పడాలి అనుకుంటారు.. ఇలాంటి వారినే టార్గెట్ చేస్తుంటారు సైబర్ నేరగాళ్లు.. మీకు ఏదో రకంగా ఆశ చూపిస్తారు.. తమ పరిధిలోకి మిమ్మల్ని తీసుకుంటారు.. తొలుత ఫ్రీగా కొన్ని ప్రయోజనాలు మీకు అందేలా చేస్తారు.. ఇక మీ జీవితాలతో ఆడుకుంటారు ఇది ఒక రకం.. ఇక రెండవది భయం.. ప్రతి చిన్న విషయానికీ భయపడే వారిని వీరు టార్గెట్ చేస్తారు.. మీలో ఉన్న భయం ఆధారంగా మిమ్మల్ని మేనిప్లేట్ చేస్తారు.. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, టీనేజ్ వాళ్ళు వీరి వలలో చిక్కుకుంటారు.. అలాంటి వారిని చాలా ఈజీగా మోసం చేసేస్తారు.. ఇక మూడవరకం ఊహకు అందని అనుభవాలను కోరుకునే వారు ఉంటారు.. వీరిలో కాలేజీ స్థాయి విద్యార్థులు, పెళ్ళైన మహిళలు, ఒంటరిగా జీవిస్తున్నవారు.. వీరికి ఎన్నెన్నో మాయ మాటలు చెబుతారు.. ఆనందం మీవెంటే ఉంటుందని ఊరిస్తారు.. స-ఖాలు అనుభవించవచ్చు అని ఆశలు రేకెత్తిస్తారు.. ఇలాంటి వారిని కూడా తమ అదుపులోకి తీసుకుంటారు సైబర్ నేరగాళు తమ ఇష్టానుసారం ఆడిస్తారు.. దోచుకుంటారు.. కనుక వాస్తవంలో జీవించడం అలవరచుకోవాలి.. అదుపులేని కోరికలను అదుపు చేసుకోవాలి.. కష్టపడి సంపాదించడం నేర్చుకోవాలి.. ఏ అవసరం ఉన్నా పోలీసుల సహాయం తీసుకోవాలి.. అప్పుడే సైబర్ నేరగాళ్ళను కట్టడి చేయవచ్చు..

## నిరాహార దీక్ష విరమించిన కవిత

హైదరాబాద్, ఆగస్ట్ 04: ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు.



12లో

## అసెంబ్లీకి కాళేశ్వరం

# కమిషన్ నివేదిక: సీఎం రేవంత్‌రెడ్డి

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టారు: మంత్రి ఉత్తమ్


హైదరాబాద్, ఆగష్టు 04 ( భారత శక్తి ) :కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. "మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటుపై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు అన్నారం,



సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది.

ఆ లేఖ వెనుక దురుద్దేశాలు

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది.



## మాజీ సీఎం శిబూ సోరెన్ ఇక లేరు

ఝార్ఖండ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి శిబూ సోరెన్(81) ఇక లేరు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నెల రోజులకు పైగా సోరెన్ ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మూత్రపిండాల సంబంధిత సమస్యల కారణంగా శిబూ సోరెన్) జూన్ చివరి వారంలో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. కాగా, తన తండ్రి మరణ వార్తను జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా తెలియజేశారు.
నెల రోజులుగాకాగా, శిబూ సోరెన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ జార?ండ్ ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు హేమంత్ సోరెన్ మాట్లాడుతూ, గురూజీ మనందరినీ విడిచిపెట్టి వెళ్లారని పేర్కొన్నారు. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మ-రణించినట్లు ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం

12లో



## రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు

దిల్లీ ఆగష్టు 04 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ( కేంద్ర హెూంమంత్రి అమిత్ షా) గంటల వ్యవధిలో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వేర్వేరుగా రాష్ట్రపతి భవన్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే ఈ వరుస భేటీలపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోయినప్పటికీ.. పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహెూదా పునరుద్ధరణ కోసమేనంటూ సోషల్‌మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి ఆరేళ్లు పూర్తవుతున్న తరుణంలో జరిగిన భేటీలతో ఈ తరహా చర్చ మొదలైంది.
బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతి ని ప్రధాని మోదీ కలవడం ఇదే తొలిసారి. తర్వాత కొన్ని గంటలకు తర్వాత అమిత్ షా కూడా ముర్ముతో సమావేశమయ్యారు. హెూంమంత్రి తర్వాత జమ్మూకశ్మీర్ నేతలను వచ్చి కలిశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే 370 ఆర్టికల్‌ను కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. సరిగ్గా ఆ తేదీకి రెండు రోజుల ముందే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. కచ్చితమైన గడువు నిర్దేశించనప్పటికీ.. రాష్ట్రహెూదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా ఇద్దరూ హామీ ఇచ్చారు. ఇక, బిహార్ ఓటర్ల జాబితాపై జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రత్యేక చర్చ కోసం పార్లమెంటులో విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అటు ప్రధాని.. ఇటు హెూంమంత్రి రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.
ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా రద్దు రాజ్యాంగబద్ధమేనని 2023లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. "అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదు. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది" అని స్పష్టం చేసింది. కాగా.. జమ్మూకశ్మీర్ (%ఝఎఎబ ఖఅఇ ఖుంష్త్రఎఱతీ%)కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు

భారతశక్తి

## ఆంక్షలకు భయపడితే రూ.96 వేల కోట్ల భారం!

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని మొదలు పెట్టినప్పుడు.. ఉద్యోగాలను, తయారీని తిరిగి తమ దేశానికి తీసుకు రావడం, వాణిజ్య లోటును తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న అమెరికా కంపెనీలకు మరింత పారదర్శక వాతావరణాన్ని సృష్టించడం తన లక్ష్యమని చెప్పారు.అయితే, నెలల తరబడి చర్చల తర్వాత అమెరికా డిమాండ్లను నెరవేర్చేందుకు చాలా దేశాలు నిరాకరించడంతో, ఆయన వ్యూహం కఠినాత్మకంగా మారింది.అమెరికా కంపెనీలు చాలాకాలంగా వివిధ దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.ట్రంప్ తన తొలి పదవీ కాలంలో చైనా ఎగుమతులపై సుంకాలను విధించినప్పుడు, బీజింగ్‌లో ఉన్న అమెరికా కంపెనీలు తమపై పడే ప్రభావాన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడ్డాయి.భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరకపోవడంతో అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అలాగే రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటే అదనంగా పెనాల్టీలు విధిస్తామని, వెంటనే రష్యా ఆయిల్ కొనుగోలు ఆపేయాలని హెచ్చరించారు. అయితే, రష్యా నుంచి తక్కువ ధరకే ఆయిల్ కొంటున్న భారత్ ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆపేస్తే భారీగా భారం మోయాల్సి వస్తుంది. ప్రతి ఏడాది రూ.96 వేల కోట్ల వరకు భారం పడుతుందిభారత్ నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు, అదనంగా జరిమానాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలను అమలులోకి తీసుకొచ్చారు. అయితే, అదనంగా విధించే పెనాల్టీలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపకపోతే భారీగా పెనాల్టీలు తప్పవని ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భారత్ భయపడి రష్యా చమురు దిగుమతులను తగ్గించుకున్నట్లయితే భారీగా భారం మోయాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. రష్యా చమురు దిగుమతులను తగ్గిస్తే ఇండియాపై ప్రతిసంవత్సరం 9-11 బిలియన్ డాలర్ల మేర అంటే సుమారు రూ.78000- 96000 కోట్ల వరకు భారం పడవచ్చని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు, దిగుమతిదారుగా భారత్ ఉంది. 2022లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ క్రమంలో చమురు ఎగుమతులు పెంచుకునేందుకు రష్యా రాయితీలు ప్రకటించింది. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న భారత్ రాయితీ ధరలకే రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుని గణనీయంగా లబ్ధి పొందింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువే. కానీ, ఇప్పుడు అది 35-40 శాతానికి పెరిగింది. ఫలితంగా భారత దిగుమతి భారత్ గణనీయంగా తగ్గింది. రిటైల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండేందుకు దోహదపడింది.రష్యా నుంచి దిగుమతి అయిన రాయితీ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభం పొందాయి. అయితే, ఇప్పుడు భారత వస్తువులపై 25 శాతం టారిఫ్ విధిస్తామని అమెరికా ప్రకటించింది. రష్యా ఆయిల్, ఆయుధాలు కొంటే అదనంగా పెనాల్టీలు వేస్తామని హెచ్చరించింది. ఈ 25 శాతం సుంకాలు ఇప్పటికే నోటిఫై చేసింది. కానీ, పెనాల్టీలపై స్పష్టత లేదు. రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసే వాటి దిగుమతులపై 2026, జనవరి నుంచి యూరోపియన్ యూనియన్ నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారత ఆయిల్ సంస్థలకు ఇబ్బందులు రెట్టింపు చేస్తుంది.గత సంవత్సరం ముడి చమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసింది. భారత్‌లోకి రోజుకు 1.7-2 మిలియన్ బ్యారెళ్ల రష్యా ఆయిల్ దిగుమతి అయింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటానే 50 శాతం కంటే ఎక్కువ. అయితే రష్యా చమురు దిగ్గజం రాస్ నెస్టుకు చెందిన నయారాపై ఐరోపా సమాఖ్య ఆంక్షలు విధించింది. ప్రస్తుతం ఐరోపాకు అతిపెద్ద ఆయిల్ ఎక్స్‌పోర్టర్ గా రిలయన్స్ ఉంది. 2024లో చూసుకుంటే రోజుకు సగటున 2 లక్షల బ్యారెళ్లు, 2025లో ఇప్పటి వరకు రోజుకు 1,85,000 బ్యారెళ్లను ఎగుమతి చేసింది. రష్యా చమురుతో రెండేళ్లలో రిలయన్స్ భారీగా మార్జిన్లను పెంచుకుంది. అయితే, తాజా ఆంక్షలతో ఇతర మార్కెట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.మరో వైపు ఆసియా దేశాలతో అమెరికా జరుపుతున్న చర్చలలో ట్రాన్స్‌షిప్పింగ్ అనేది అతిపెద్ద అంశంగా ఉంది.వియత్నాం దిగుమతులు 20 శాతం అమెరికా లెవీని ఎదుర్కొంటుండగా, ట్రాన్స్‌షిప్డ్ గూడ్స్ అయితే 40 శాతం చెల్లించాల్సి వస్తుందని ట్రంప్ చెబుతున్నారు.సెమీకండక్టర్లు వంటివాటి తయారీకి కూడా ఇది చాలా కష్టం. ఎందుకంటే, ప్రపంచ చిప్‌లలో సగానికి పైగా, ముఖ్యంగా అధునాతనమైన వాటిలో ఎక్కువ భాగం తైవాన్ నుంచే వస్తున్నాయి. వీటికి ప్రస్తుతం 20 శాతం టారిఫ్‌ను చెల్లించాలి.ఇప్పుడు ఈబే వంటి అమెరికన్ సైట్లు కూడా ఈ మినహాయింపును కోల్పోయాయి. దీంతో, అమెరికా కస్టమర్లు కొనుగోలు చేసే సెకండ్ హ్యాండ్, వింటేజ్, చేతితో తయారు చేసిన వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయి.అమెరికన్ల కోసం ఈ టారిఫ్‌లతో బ్యాటింగ్ చేస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు.కానీ, ప్రపంచీకరణ అయిన ఈ సమాజంలో అమెరికా కంపెనీలు, వినియోగదారులు కూడా బాధితులు అవ్వొచ్చు. ఈ విషయంలో ఎంతో అనిశ్చితి ఉంది. అసలైన విజేతలు ఎవరనేది మున్ముందు తెలుస్తుంది.

# కామన్ మ్యాన్ మాదిరిగా సీఎం...

## సీబీఎన్ 2.0



విజయవాడ, ఆగస్టు4, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పాలనా విధానంలోనే కాదు.. ప్రజలతో మమేకమయ్యే తీరు కూడా మారింది.నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం అప్పుడప్పుడు కామన్ మ్యాన్‌లానూ మారిపోతున్నారు. ఒకప్పటి చంద్రబాబుకు.. ఇప్పుడు కనిపిస్తున్న చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ప్రజాసేవే అసలైన రాజకీయం అని నమ్మిన నాయకుడు.. ఆ ప్రజలతోనే మమేకమవుతున్నారు. జనంలో ఉంటున్నారు. జనంలా ఉంటున్నారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు.. ఎక్కువగా పరిపాలనలోనే బిజీగా ఉండేవారు. ఆఫీసుకే పరిమితమయ్యేవారు. ఇప్పుడు ప్రజల మధ్యకే నేరుగా వెళ్తున్నారు. సీఎం అంటే సిన్సియర్‌గా పాలనపై దృష్టిపెట్టడమే కాదు.. అప్పుడప్పుడు సింపుల్‌గా ఇలా జనాలతో కనెక్ట్ అవడం కూడా అనే కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. సింప్లిసిటీ అంటే ఏమిటో చూపించిన సీఎం.

జూలై 2 వ తేదీ.. తూర్పుగోదావరి జిల్లా...

రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు

ఆగస్టు 2వ తేదీ ప్రకాశం జిల్లా..

ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా ఎప్పటిలా కాకుండా.. వినూత్నంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. భారీ వేదిక లేదు.. భారీ టెంట్లు లేవు.. కుర్చీలు లేవు.. దద్దరిల్లిపోయే సౌండ్ లేదు.. దిమ్మతిరిగిపోయే ఏర్పాట్లు లేవు. మండుటెండలో.. పంటల పొలాల మధ్యలో.. రైతన్నల సమక్షంలోనే.. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కల్లంలో ఏర్పాటు చేసిన మంచం మీదే కూర్చున్నారు. రైతులతో పాటే సింపుల్‌గా కుర్చీలో రిలాక్స్ అయ్యారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రెట్టింపు సంక్షేమం అందుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని.. ఇంతకంటే తనకు కావాల్సిందేముందని బాబు చెబుతున్న తీరు చూస్తుంటే.. ఆయనలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రోజుకు ఒక్కసారైనా నన్ను తలుచుకుంటారా...

ఎన్ని కష్టాలున్నా.. అవన్నీ తన వరకే పరిమితమని.. జనం సుఖ,సంతోషాలతో ఉండాలనేదే తన ఆకాంక్ష అని అంటున్నారు. రోజుకు ఒక్కసారైనా తనని తలుచుకుంటారా? అని జనాన్ని అడగడం కూడా కొత్తగా కనిపిస్తోంది. రాజకీయ నేతగా, సీఎంగా.. చంద్రబాబు రాజకీయ జీవితం ఎప్పుడూ విజన్, క్రమశిక్షణ, అభివృద్ధి అనే వాటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. కానీ.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి అధికారం చేపట్టాక.. బాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పేదల సేవ అనే కార్యక్రమంతో.. జనంతో మమేకమై, వారి మధ్యే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పేదల సేవకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్తూ కొత్త ఒరవడి సృష్టించారు. ఈ మార్పు కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపైనే దృష్టి. నిజానికి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించిన నాయకుడిగానే కనిపించేవారు. అమరావతిని ఆధునిక రాజధానిగా రూపొందించే విజన్‌తో.. ఆయనెప్పుడూ బిజీగానే గడిపేవారు. కానీ.. ఇప్పుడు చంద్రబాబు ఫోకస్ ఏపీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు, పేదల సంక్షేమం చుట్టే తిరుగుతోంది.

కుప్పంలో 250 కుటుంబాల దత్తత

పీ4 పథకంలో భాగంగా.. తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇందులో.. ఆయన కుటుంబం కూడా భాగస్వామ్యం కావడం విశేషం. ఇది.. చంద్రబాబులోని సామాజిక స్పృహని, నాయకత్వంలో సానుభూతిని ప్రతిబింబిస్తోంది. కడప జిల్లా గూడెం చెరువు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామంలోని ఉల్సాల అలివేలమ్మ ఇంటికెళ్లి.. వారితో కాసేపు ముచ్చటించారు. వారి బాగోగులను తెలుసుకున్నారు. అలివేలమ్మకు వితంతు పెన్షన్ అందించారు. వారింట్లో ఉన్న చేనేత మగ్గాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. అక్కడి నుంచి బుల్లెట్ ప్రూఫ్ కారు వదిలి.. ఆటోలో సామాన్యుడిలా ప్రయాణించి.. ప్రజావేదిక దగ్గరకి చేరుకున్నారు. మార్గం మధ్యలో ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించి, కూటమి ప్రభుత్వ పాలన గురించి ఆరా తీశారు. నెలలో ఒక్కసారైనా ఇలా జనంలోకి చంద్రబాబు. సాధారణంగా ఫించన్ అందించాలంటే.. ఓ గ్రామ స్థాయి అధికారి వెళితే సరిపోతుంది. కానీ.. సీఎం చంద్రబాబే నేరుగా వెళ్లి ఫించన్ అందించడమే ఇప్పుడు సరికొత్తగా అనిపిస్తోంది. ఇలా చేయడం వల్ల.. జనంలో సీఎం అంటే భరోసా పెరుగుతుంది. ఎప్పుడూ వార్తా పత్రికలు, టీవీల్లో కనిపించే ముఖ్యమంత్రి.. తమ ఇంటికి రావడంతో.. ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయనకే చెప్పుకునేందుకు వీలుంటుంది. ప్రభుత్వ పాలనపైనా తమ అభిప్రాయాన్ని నేరుగా సీఎంకే చెప్పే అవకాశం ఉంటుంది. తమ పాలనపై జనం ఏమనుకుంటున్నారనేది కూడా ముఖ్యమంత్రికి క్లియర్‌గా తెలుస్తుంది. అందుకోసమే.. నెలలో ఒకసారైనా ఇలా జనం మధ్యలోకి వెళ్తున్నారు సీఎం చంద్రబాబు.

గండి కోటలో విద్యార్థులతో ముచ్చ

ఓ ముఖ్యమంత్రి.. గండికోట లాంటి టూరిస్ట్ స్పాట్‌ని సందర్శిస్తే.. చుట్టూ నాయకులు, అధికారులు.. హడావుడి.. ఆ సీనే వేరేలా ఉంటుంది. కానీ.. చంద్రబాబు గండికోట టూర్‌లో అలాంటివేవీ కనిపించలేదు. సీఎం సింపుల్‌గా కారు దిగి.. స్థానికంగా ఉండే గైడ్‌తోనూ, టూరిజం సిబ్బందితోనూ, స్థానికులతోనూ ముచ్చటించారు. టూరిస్టుల రాక, వసతుల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టూరిజం పరంగా గండికోటను మరింత డెవలప్ చేసేందుకు.. ఏమేం వసతులు కల్పించాలి? ఎలాంటి ఏర్పాట్లు చేయాలని.. అక్కడున్న వాళ్లనే అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయంలో.. సింపుల్‌గా టూరిజం శాఖ అధికారులతో ఓ రివ్యూ చేసి.. అవసరమైన నిధులు మంజూరు చేస్తే అయిపోతుందనుకోలేదు బాబు. అక్కడికి వెళ్లి.. అక్కడున్న వాళ్లతో మాట్లాడిక.. ఏం కావాలో అడిగి తెలుసుకోవడమే.. ఇప్పుడు చంద్రబాబులో వచ్చి మార్పు. ఇదే.. ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. చంద్రబాబు అంటే.. ప్రజలతో సన్నిహితంగా మెలిగే నాయకుడిగా కంటే.. ఓ విజనరీ అడ్మినిస్ట్రేటర్‌గానే గుర్తింపు ఎక్కువ. కానీ.. ఈ బాబు.. ఆ బాబు కాదు. ఇప్పుడంతా.. అప్‌డేటెడ్ పబ్లిక్ వెర్షన్. ప్రతి పథకాన్ని జనంలోకి వెళ్లి ప్రారంభిస్తున్నారు. జనానికే.. నేరుగా అందిస్తున్నారు. తమ ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని.. ప్రజలకే వివరిస్తున్నారు. చంద్రబాబులో ఇంతటి మార్పు ఎందుకొచ్చింది? దీని వెనుక రాజకీయ వ్యూహం దాగుందా? జనం విషయంలో తెలుస్తున్న చంద్రబాబు చిత్తశుద్ధి! ప్రజలు ఎన్నుకున్న నాయకుడు.. ప్రజా పాలనపై దృష్టి పెట్టడమే కాదు.. అప్పుడప్పుడు ప్రజలతోనూ కలిసిపోతున్నారు. సామాన్యులతో.. సామాన్యుడిలా మెలుగుతున్నారు సీఎం చంద్రబాబు. జనాన్ని నేరుగా కలిసేందుకు, వారి సమస్యల్ని వినేందుకు సమయం కేటాయిస్తున్నారు. ఈ మార్పు.. ఓ రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నప్పటికీ.. జనం విషయంలో చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి కూడా స్పష్టంగా తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలో కొత్తచెరువు పాఠశాలలో టీచర్‌గా మారి.. విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారితో కలిసి.. మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారుల్ని నేరుగా కలిసి.. వారి స్పందనని తెలుసుకున్నారు. కుప్పంలో ఇంటింటికీ తిరిగి.. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జనం సాధకబాధకాలు వింటూ ముందుకు సాగుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో సామాన్య ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లడం. వారి బాగోగులు తెలుసుకోవడం చేశారు. మలకపల్లిలో చర్మకారుడు పోశిబాబును స్వయంగా తన కారులో ఎక్కించుకున్నారు. తన కాన్వాయ్‌లో కామన్ మ్యాన్‌తో కలిసి ప్రయాణించారు. పోశిబాబు వృత్తి, జీవన స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పోశిబాబు ఇంటికి వెళ్లి డప్పులు, చెప్పుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా.. చర్మకార పింఛను అందజేశారు. పేదల సేవలో కార్యక్రమంతో జనంలోకి సీఎం చంద్రబాబు. పేదల సేవలో కార్యక్రమంతో.. మత్స్యకారులు, పారిశుద్ధ్య కార్మికులు, చేనేత కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, బైక్ మెకానిక్.. ఇలా అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటున్నారు. ప్రజల మధ్యలో ఓ సామాన్యుడిగా కనిపిస్తూ, వారి ఆకాంక్షలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు. గతంలో ఆయనపై వచ్చిన రాజకీయ విమర్శలను.. ఈ కొత్త విధానం ద్వారా సీఎం తిప్పికొడుతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయ్. ముఖ్యంగా.. పీ4 లాంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు చేస్తున్న కృషి.. ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ఈ కార్యక్రమాల వెనుక రాజకీయ వ్యూహం ఉన్నా.. లేకపోయినా.. రాష్ట్ర ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు.. చిత్తశుద్ధితో చంద్రబాబు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తున్నాయ్. పైగా.. తన రాజకీయ ప్రత్యర్థి అయిన జగన్‌ని.. తిరిగి అధికారంలోకి రానివ్వనని చంద్రబాబు ఘంటాపథంగా చెబుతున్నారు. అది నెరవేరాలంటే.. జనంతో కనెక్ట్ అవడమే వన్ అండ్ ఓన్లీ ఆప్షన్ అని చంద్రబాబు భావించి ఉండొచ్చు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే బాబు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకొని.. బలంగా ఉండాలనే ఆలోచన కనిపిస్తోంది. జగన్‌ని అధికారంలోకి రానివ్వొద్దంటే.. జనంలోనే ఎక్కువగా ఉండాలని చంద్రబాబు గట్టిగా డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మహర్దశ

ఒంగోలు, ఆగస్టు 4,

ఏపీ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన మీద ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధి చేపడుతోంది. ఈ క్రమంలోనే పలుచోట్ల రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని రెండు ప్రధాన రోడ్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. కందుకూరు, కావలి పరిధిలోని రెండు రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. కొన్ని చోట్ల కొత్తగా రోడ్లు నిర్మించనుండగా.. మరికొన్ని చోట్ల విస్తరించనున్నారు.ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలుచోట్ల జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులు చేపడుతున్నారు. అలాగే రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి? చేస్తున్న ప్రభుత్వం.. రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పలు రహదారులకు మహర్దశ పట్టనుంది. నెల్లూరు జిల్లాలోని కావలి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలో ఉండే రెండు రోడ్ల రూపురేఖలు మారిపోనున్నాయి. నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కొన్ని గ్రామాల్లో బైపాస్‌లు ఏర్పాటు చేశారు. అలాంటి చోట్ల కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే పట్టణాలలో రహదారులను వెడల్పు చేయనున్నారు.మరోవైపు జాతీయ రహదారి 167- బీని ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ నుంచి కడప జిల్లాలోని మైదుకూరు వరకూ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కందుకూరు, వలేటివారిపాలెం, పామూరు, సీఎస్ పురం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 190 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది. ఈ పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. అందులో భాగంగా మొదటి ప్యాకేజీ కింద ప్రకాశం జిల్లా సింగరాయకొండ నుంచి మాలకొండ వరకూ 45 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. కందుకూరు, బడేవారిపాలెం, వలేటివారిపాలెం, చుండి వంటి చోట్ల బైపాస్‌లు నిర్మించగా.. ఇటీవల ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ప్రారంభం కూడా అయ్యాయి.







అయితే బైపాస్‌ల నిర్మాణం సమయంలో ఆయా గ్రామాల్లోని కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయి. అలాగే కొన్నిచోట్ల విస్తరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దెబ్బ తిన్న చోట్ల కొత్త రహదారులు, పట్టణాలలో విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా ప్రణాళికలు సిద్ధం చేసింది.అందులో భాగంగా కందుకూరులోని క్లబ్ రోడ్డు కూడలి నుంచి ఓవీరోడ్డు బైపాస్ వరకూ, పామూరు రహదారిలోని కల్లూరి కోటయ్య కాలనీ నుంచి చెర్లో పాలెం కూడలి వరకూ రహదారిని విస్తరించనున్నారు. అలాగే బడేవారిపాలెం, వలేటివారిపాలెంలో సీసీరోడ్లు, బీటీ రోడ్లు నిర్మించనున్నారు. మొత్తం 12 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు కేటాయించారు.

## వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక

ఆగస్టు 04:భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత? సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత

దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది.

# ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

మంథని

2025-2026 వ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీపీ, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు బాలుర నుండి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం తెలిపారు. ఈ నెల 6న బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటల నుండి ఎంపీసీ విభాగంలో, బైపీసీ విభాగంలో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. 2025 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ వచ్చేటువంటి విద్యార్థులు తప్పనిసరిగా తమ యొక్క ఒరిజినల్ విద్యార్హత పత్రాలు ( టిసి, మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు) వెంట తీసుకురావాలని ఆయన సూచించారు.

# హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం

అమరావతి, ఆగస్టు 4 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం



చేయించారు. అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సమక్షంలో ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తమిళనాడులో రోడ్డు ప్రమాదం

## పీలేరు మాజీ సర్పంచి కుటుంబ సభ్యులు ముగ్గురు మృతి

పీలేరు

అన్నమయ్య జిల్లా, పీలేరు మాజీ సర్పంచ్ హుమయున్, కొడుకు, తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స ల కోసం చెన్నయ్ కు వెళుతుండగా, తమిళనాడు తిరుత్తని దగ్గర సోమవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పీలేరుకు చెందిన ఒకే కుటుంబంలోని మాజీ సర్పంచి హుమయూన్, అతని కొడుకు, తమ్ముడు మొత్తం కుటుంబంలోని ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం

# పోలీసు విచారణకు హాజరైన వైసీపీ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

నెల్లూరు

కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై కోవూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది, దీంతో కోవూరు పోలీసులు అనిల్ కుమార్ యాదవ్ ను పోలీసు



విచారణకు హాజరుకావాలని నోటీసులపంపారు, ఈ నోటీసులకు వివరణ ఇచ్చేందుకు అనిల్ కుమార్ యాదవ్ ఈరోజు నెల్లూరులోని రూరల్ డిఎస్పి కార్యాలయంలో పోలీస్ విచారణకు హాజరయ్యారు...అనిల్ కు మద్దత్తు గా పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు,అభిమానులు నాయకులు రూరల్ ఆఖ కార్యాలయం వద్దకు వచ్చారు....

====================================

# విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు

విశాఖపట్టణం, ఆగస్టు 4,

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డు లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

# బెజవాడలో మల్టీలెవల్ పార్కింగ్

విజయవాడ, ఆగస్టు 4,

విజయవాడ శివారు యనమలకుదురులో రూ.30 కోట్లతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం సిద్ధమైంది. రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒకేసారి 500 కార్లు, 2000 బైక్‌లు నిలిపేలా దీనిని నిర్మించారు. దాత సంగా నరసింహారావు రూ.70 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కోసం అన్నదాన భవనం, 50 గదుల కాటేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కింగ్ భవనం అందుబాటులోకి రానుంది.విజయవాడలో తొలి మల్టీ లెవల్ సిద్ధమైంది. నగర శివారులో యనమలకుదురు దగ్గర దేవాదాయ శాఖకు చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర ఈ పార్కింగ్ భవనం ఏర్పాటు చేశారు. ఎకరా స్థలంలో రూ.30 కోట్లతో 3 అంతస్తుల్లో దాత సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 500 కార్లు, 2 వేల బైక్‌లు నిలిపే అవకాశం ఉంది. యనమలకుదురులోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు ఏటా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు.. రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఈ మల్టీ లెవెల్ భవనం ఉపయోగపడుతుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో బైక్‌లు పార్క్ చేసేందుకు స్థలం ఉంది. మిగిలిన ఫ్లోర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యనమలకుదురుకు చెందిన శివ భక్తుడైన సంగా నరసింహారావు ఈ ఆలయం కోసం ఎంతో సేవ చేశారు. ఆయన తన సొంత డబ్బుతో అభివృద్ధి పనులను చేస్తున్నారు.. యనమలకుదురు ఆలయ ప్రాంగణంలో ఉపాలయాలు, విశాల ప్రదేశాన్ని డెవలప్ చేశారు. గత 20 ఏళ్లుగా ఆయన తన జీవితాన్ని శివాలయం కోసం అంకితం చేయడం గొప్ప విషయం. నరసింహారావు ఆలయానికి ఇప్పటివరకు రూ.70 కోట్లు ఖర్చు చేశారు. అలాగే అక్కడ ప్రస్తుతం చేపట్టిన



పనులకు రూ.42 కోట్లు కేటాయిస్తున్నారు.

ఈ ఆలయంలో రూ.12 కోట్లతో అన్నదానం కోసం భవనం నిర్మిస్తున్నారు.. అలాగే ఇదే భవనంపైన ఏకంగా 50 గదులతో కాటేజీ నిర్మాణం జరుగుతోంది. ఈ ఆలయానికి సంబంధించి భవిష్యత్తులో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని నరసింహారావు టార్గెట్ పెట్టుకున్నారు. యనమలకుదురు ఆలయం దగ్గర రెండేళ్ల కిందట మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణాన్ని ప్రారంభించామని.. మరో నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మొత్తం మీద విజయవాడతో పాటుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ మల్టీ లెవెల్ పార్కింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

# నెక్స్ట్ కొడాలేనా

విజయవాడ, ఆగస్టు 4

మాజీ మంత్రి కొడాలి నాని అరెస్ట్ ఎంతో దూరం లేదని ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తడంతో ఆయన ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఇటీవల కొడాలి నానికి గుండెకు



సంబంధించిన ర్జరీ జరిగింది. ఇప్పటికీ ఆయన పూర్తిగా కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బయటకు వచ్చినప్పుడు, పోలీస్ స్టేషన్ కు సంతకాలు పెట్టేందుకు వచ్చినప్పుడు కూడా ఆయన బెల్టు తో వస్తున్న ఫోటోలను కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు గుడివాడ నియోజకవర్గంలోతొలి సారి ఓటమి పాలయి కొడాలి నాని నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు.... గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని కొడాలి నాని ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలి నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ అది అతి విశ్వాసం అన్నది తేలిపోయింది. అయితే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఇటు అసెంబ్లీ సమావేశాల్లోనూ, అటు మీడియా సమావేశాల్లోనూ, టీవీ ఇంటర్వ్యూల్లో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నేతలు మర్చిపోలేకపోతున్నారు. ఆయనను అరెస్ట్ చేయాల్సిందేనంటూ టీడీపీ సోషల్ మీడియాలో ఎక్కువగా డిమాండ్ వినిపిస్తుంది.2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014. 2019 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళు మంత్రిగా పనిచేశారు. గుడివాడలో తనకు తిరుగులేదని భావించిన కొడాలి నాని ప్రత్యర్థులను ఒక ఆటాడుకున్నారు.దీంతో అధికారం కోల్పోయిన తర్వాత కొడాలి నాని అనుచరులు వరసగా అరెస్ట్ అవుతున్నారు. అన్ని కేసులు బయటకు తీసి పోలీసులు వరస బెట్టి అరెస్ట్ లు చేస్తున్నారు. తర్వాత వంతు కొడాలి నానిదేనని అంటున్నారు... తాజాగా మాజీ మంత్రి కొడాలి నానిపై మరో పోలీసు కేసు నమోదయింది. విశాఖ త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంజనా ప్రియ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుతో పాటు వారి కుటుంబ సభ్యులను కించపర్చే విధంగా పోస్టులు పెట్టారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ మంత్రి కొడాలి నాని పై పోలీసులు కేసు నమోదు చేసి గుడివాడలోని ఆయన ఇంటికి వెళ్లి 41 సీఆర్పీసీ సెక్షన్ కింద నోటీసులు జారీచేశారు. విచారణకు రావాలని కోరారు. అయితే కొడాలి నాని గుడివాడలో లేకపోవడంతో ఇంటివద్ద ఉన్న నాని మనుషులకు ఆ నోటీసులు అందచేసినట్లు తెలిసింది. ఈ కేసులో కొడాలి నానిని అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువగా ఉందని కృష్ణా జిల్లాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# టిడిపి నాయకుడికి పోలీసు వేధింపులు

## గుండెపోటుతో కుప్పకూలి ఆసుపత్రి పాలు పరిస్థితి అత్యంత విషమం

నెల్లూరు

నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలోని మూడు గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో మైనింగ్ వద్దు అంటూ స్థానిక గ్రామస్తులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకుడు షేక్ పేరయ్య ను వరికుంటపాడు పోలీసులు విచారణకు రావలసిందిగా గత కొద్దిరోజులుగా ఒత్తిడి చేస్తూ సోమవారం తెల్లవారుజామున పేరయ్యను బలవంతంగా పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి విచారణ చేపట్టారు. వరికుంటపాడు పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరైన టిడిపి నాయకులు షేక్ పేరయ్యకు గుండెపోటు కు గురయ్యారు.. పోలీస్ వేధింపులతోనే పేరయ్య గుండెపోటుకు గురయ్యారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు, గుండెపోటుకు గురైన షేక్ పేరయ్య ను దగ్గర్లోని పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడనుండి విజయవాడకు తరలించారు.

# తల్లిపాలు అమృతంలా పనిచేస్తుంది

స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్.ఆర్. వి.కుమార్

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్విమ్స్ పీడియాట్రిక్స్ మరియు గైనకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 1 శ్రీ పద్మావతి హాస్పిటల్ పీడియాట్రిక్స్ ఓ . పి విభాగం మొదటి అంతస్తు నందు తల్లిపాల వారోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ లో ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం పరిపాటిగా వస్తుందని పేర్కొన్నారు తల్లులు వీలైనంత తొందరగా పుట్టిన పిల్లలకు




తమ పాలను పట్టించడం ద్వారా అటు పిల్లలకు ఇటు తల్లులకు ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు తల్లిపాలు ద్వారానే పోషకాలు సమృద్ధిగా అందుతాయని తల్లిపాలు బిడ్డకి అమృతంలా పనిచేస్తాయని తెలిపారు. చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్. పునీత్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం తల్లులకు తల్లిపాలు ఇవ్వాలని అవగాహన మాత్రమే సరిపోదు వారు తల్లిపాలు ఇవ్వటానికి సహకారంగా మన వ్యవస్థలు, వారు పని చేసే చోట వాటికి సహకారంగా ఉండేటట్లు సెలవులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్. ప్రవళిక సుధారాణి మాట్లాడుతూ. తల్లికి ప్రసవం తర్వాత మొట్టమొదటగా వచ్చే ముర్రిపాలలో అనేక పోషక పదార్థాలు మరియు వ్యాధి నిరోధక శక్తిని కలిగించే యాంటీ బాడీస్ విటమిన్లు ఇతర పోషకాలు ఉంటాయని శిశువులకు ముర్రిపాలు మర్చిపోకుండా తాగించాలని తెలిపారు. ఈ తల్లిపాల వారోత్సవాల లో భాగంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటేషన్లో విజేతలుగా నిలిచిన ఎం.బి.బి.ఎస్ మరియు నర్సింగ్ విద్యార్థిని విద్యార్థుల కు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ గారిచే సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగపు వైద్యులు మరియు గైనకాలజీ విభాగపు వైద్యులు నర్సింగ్ సిబ్బంది విద్యార్థిన విద్యార్థులు స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు

# పులకించిన.. మసీదుపురం

ఎమ్మిగనూరు :

ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి (నరసప్ప స్వామి ) ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా స్వామి వారికి రెండవ సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మసీదుపురం గ్రామం పులకించిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారులు నరసన్న, ఈరన్న, నారాయణ, సుధాకర్, లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, అలంకరణ, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులు భక్తి శ్రద్దలతో నైవేద్యం వండి స్వామి వారికి సమర్పించారు. తలనీలాలు, కానుకలు సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు, ప్రధాన పూజారి ఈరన్న ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు.

# సోఫా దుకాణంలో అగ్ని ప్రమాదం

ఏలూరు

ఏలూరు నగరంలోని కొత్తపేట సమీపంలో వీనస్ బెడ్స్ అండ్ సోఫా వర్క్స్ షోరూం లో సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు ల చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నప్పటికీ చాలా సేపటివరకు మంటలు అదుపులోకి రాలేదు. ఇండ్ల మధ్యలో ఈ దుకాణం ఉండటంతో మంటలు ఎగసిపడుతూ పక్క ఇండ్లకు వ్యాప్తి చెందాయి. న్నాయి. దీంతో టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ పక్కనే ఉన్న గోడలను ఎక్కి ప్రజలను అప్రమత్తం చేసారు.

# జూబ్లీహిల్స్ కోసం గులాబీ వ్యూహాలు

హైదరాబాద్, ఆగసు

: త్వరలో ఉప ఎన్నిక జరిగే జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటు కావడంతో ప్రతిష్టాత్మకంగా మారింది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేందుకు గులాబీ పార్టీ తన వ్యూహాలకు పదును పెట్టాల్సి ఉంటుంది. ఇక్కడి నుంచి 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుఫున దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో గణనీయంగా సీట్లు గెలవడంతో గులాబీ పార్టీకి రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలవడం అనివార్యంగా మారినట్లుం ది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న ఆరు డివిజన్లు ఉన్నాయి. వాటిలో రహ్మత్ నగర్, వెంగళరావు నగర్, షేక్‌పేట, బోరబండ, యూసుఫ్ గూడ, ఎర్రగడ్డలున్నాయి. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ ఓటర్లున్నారు. వారే విజయావకా శాలను ప్రభావితం చేస్తారని గత ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే తెలుస్తోంది. దాదాపుగా 32 శాతానికి పైగా వారు న్నారు. 2014 ఎన్నికల్లో ఎంఐఎం తరుఫున పోటీ చేసిన నవీన్ యాదవ్ 41,656 ఓట్లు సాధించారు. దాదాపుగా 25.19శాతం ఓట్ల ను పొంది రెండో స్థానంలో నిలిచారు.ఎం ఐఎం పార్టీ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 23.96 శాతం, 2014 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 19.6 శాతం ఓట్లను పొందింది. దీని తో రాబోయే ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ముస్లిం ఓటర్లు కీలకం కావడంతో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఆ ఓట్లపైన దృష్టి సారించింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుఫున పోటీ చేసిన అజారుద్దీన్‌కు 1,64,212 ఓట్లు వచ్చా యి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం పైన దృష్టి పెట్టింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్నారు. సభలు, సమావేశాలను నిర్వహి స్తున్నారు. ఇటు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రణాళికలు రచిస్తోంది. ఎమ్మె ల్సీలు దాసోజు శ్రవణ్ కుమార్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. గులాబీ పార్టీలోని ముస్లిం నేతలకు ఉప ఎన్నికల్లో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ కూడా నియోజకవర్గంలోని ముస్లిం నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. ము స్లింలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మంత్రి వర్గంలో ముస్లింలకు ప్రాధాన్యత లేదని ప్రసంగాల్లో నేతలు స్ప ష్టం చేస్తున్నారు.కేసీఆర్ హయాంలో ము స్లింల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను వివరిస్తున్నారు. ఇటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లు రెండు ఒక్కటేనని బీఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నా యని గులాబీ నేతలు చెప్తున్నారు.నియోజకవర్గంలో పార్టీ తరుఫున అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే పార్టీ అధిష్టానం ఓ నిర్ణయానికి వచ్చిందని సమాచారం. అభ్యర్థి ఎంపిక, నియోజకవర్గంలో ప్రజాభిప్రాయం సేకరణ కూడా చేపట్టినట్లుగా పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మాగంటి కుటుంబీకుల నుంచే ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలున్నట్లు కారు పార్టీ వర్గాలు అంటున్నాయి. దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత మాగంటి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో విజయం సాధించడం ద్వారా క్యాడర్‌లో ఉత్సాహం నింపాలని గులాబీ పార్టీ కార్యాచరణ రూపొందించుకుంటోంది. క్షేత్ర స్థాయిలో ఇప్పటికే పార్టీ ముఖ్యులు పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కంటే ముందుగానే ప్రచార కార్యక్రమాలను డివిజన్ల వారీగా ఏర్పాటు చేసే ప్రణాళికలు కారు పార్టీ నేతలు రచిస్తున్నారు. ఇటు కేటీఆర్, హరీశ్ రావులు బై ఎలక్షన్ బాధ్యతలు తీసుకొని నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించేలా కార్యక్రమాలను రూపొందించే పనిలో కారు పార్టీ ఉన్నది. కేసీఆర్ కూడా నియోజకవర్గంలో ఒకటి, రెండు భారీ సభలు నిర్వహించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.తెలంగాణ భవన్‌లో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశాలు వీలైనన్ని ఎక్కువగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా పార్టీ నేతలు చెప్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశం కేటీఆర్ పాల్గొన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో విజయం సాధించడం ఎంత ముఖ్య మో ఆయన వివరించారు.

# పులివెందుల నీదా...నాదా

కడప, ఆగస్టు 4

పులివెందులలో పొలిటికల్ హీట్ పెరిగింది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో గెలుపు కోసం టీడీపీ, వైసీపీలు ప్రయత్నిస్తున్నాయి. జడ్పీటీసీ సభ్యుడి ఆకస్మిక మరణంతో పులివెందులలో ఉపఎన్నిక జరగనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలైన తెలుగుదేశం పార్టీ వైసీపీలు నామినేషన్లు దాఖలు చేశాయి. ఒక్కొక్క పార్టీ నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 5వ తేదీ లోపు బీఫారాలు అభ్యర్థులకు పార్టీ అధినాయకత్వాలు అందచేయాల్సి ఉంది. ఆరో తేదీ నుంచి పార్టీలు ఎన్నికల ప్రచారం చేయడానికి వీలుంటుంది. ఈ నెల 12వ తేదీన ఎన్నిక జరగనుంది. అయితే రెండు పార్టీలు ముఖాముఖి తలపడుతుండంతో పోటీ ఆసక్తికరంగా మారింది. వైసీపీ పులివెందుల జడ్పీటీసీ టిక్కెట్ ను మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి ప్రకటించింది. ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్ ఇలాకా కావడంతో పాటు సొంత నియోజకవర్గం అవ్వడంతో ఈ ఎన్నిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఖచ్చితంగా తమ అభ్యర్థి గెలుస్తారని వైసీపీ ధీమాగా ఉంది. జగన్ ఇమేజ్ దెబ్బతినకుండా ఉండాలంటే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీ గెలవాల్సి ఉంటుంది. అందుకే వైసీపీ నేతలు శక్తికి మించి పోరాడుతున్నారు. ప్రతిపక్షంలో ఉండి తమ స్థానాన్ని తాము నిలబెట్టుకునేందుకు వైసీపీ తీవ్రంగా శ్రమిస్తుంది. జగన్ నేరుగా ప్రచారం పాల్గొనకపోయినా నాయకులను ఎప్పటికప్పుడు బెంగళూరు నుంచి అప్రమత్తం చేస్తున్నారు.. మరొక వైపు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికల్లో గెలిచి జగన్ పై మానసికంగా వత్తిడి తేవాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. గతంలో కుప్పం నియోకవర్గంలో తమ పార్టీని ఓడించి సంబరాలు చేసుకున్నట్లుగానే ఈసారి పులివెందులలో తమ సత్తా చూపాలని పసుపు పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. దీంతో అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డిని పోటీకి దించింది. లతారెడ్డితోపాటు బీటెక్ రవి తమ్ముడు జయభరత్ రెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. జడ్పీటీసీ ఎన్నికను సవాలుగా వైసీపీ నేత సతీష్ రెడ్డి తీసుకున్నారు. బీటెక్ రవి గెలిచి తీరాలని తీవ్ర ప్రయత్నమే చేస్తున్నారు. దీంతో పులివెందులలో రాజకీయం వేడెక్కింది.పులివెందులలో పార్టీకున్న పట్టుతో పాటు వైసీపీ సెంటిమెంట్ అస్త్రాన్ని ఉపయోగిస్తుంది. జడ్పీటీసీ మరణించినా పోటీకి దింపడంతో పాటు వారి కుటుంబానికే సీటు ఇవ్వడంతో జనం సెంటిమెంట్ కు పడిపోతారని వైసీపీ ఆలోచిస్తుంది. అధికారంలో ఉండటంతో తమకు అడ్వాంటేజీగా అవుతుందని భావిస్తున్నారు. అస్త్రశస్త్రాలను ఉపయోగిస్తుంది. ఎలాగైనా గెలిచి తీరాలని భావిస్తుంది. జగన్ పై ఆధిపత్యాన్ని తెచ్చుకోవాలన్నా, ఏపీ ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలకు చెక్ పెట్టాలనుకున్నా ఖచ్చితంగా గెలిచి తీరాల్సిన విషయం. అందుకే ఈ ఎన్నికల్లో టీడీపీ పై చేయి సాధించి జగన్ పై కక్ష తీర్చుకోవాలనుకుంటుంది. దీంతో వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఏం జరుగుతుందని రాష్ట్రం మొత్తం ఆసక్తిగా చూస్తుంది.

# మెట్రో లాభమా...నష్టమా...

విశాఖపట్టణం, ఆగస్టు4,

విజయవాడ మెట్రో రైలు ఏర్పాటు పై కొంత విమర్శలు వినిపిస్తున్నాయి. విజయవాడను అభివృద్ధి చేయాలంటే కేవలం మెట్రో రైలు వేసినంత మాత్రాన సరిపోదని అంటున్నారు. కోట్లాది మంది జనాభా ఉన్న హైదరాబాద్ లోనే మెట్రో రైలు నష్టాల్లో నడుస్తుందని, తాము నడపలేకపోతున్నామని ఎల్ అండ్ టి సంస్థ బహిరంగంగానే చెబుతుంది. టిక్కెట్ల ధరలను పెంచుకునేందుకు



అనుమతి కోరినా రాజకీయాలు, ప్రజాప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు. హైదరాబాద్ మెట్రో రైళ్లకు ఆక్యుపెన్సీ బాగా ఉన్నప్పటికీ నిర్వహణ వ్యయం తడిసిమోపెడవుతుంది. హైదరాబాద్ జనాభా కోటికి పైగానే ఉంది. బెంగళూరు మెట్రో కూడా లాభాల బాటలో లేదు.. హైదరాబాద్, బెంగళూరు మెట్రోలు ఎక్కువ కిలోమీటర్ల దూరం విస్తరించి ఉన్నాయి. అలాంటి చోట్లే మెట్రో రైళ్లు లాభాలతో నడవడం లేదు. పోనీ ప్రజా ప్రయోజనంతో నడపాలన్నా అంత పరిస్థితి నడిపే సంస్థలకు లేదు. అయితే విజయవాడ, విశాఖలో మెట్రో రైలు ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది ఇప్పుడు ప్రశ్న. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని అతి పెద్ద పల్లటూరు అని అంటారు. విజయవాడ నగరం ఎటు వెళ్లినా పది నుంచి పదిహేను కిలోమీటర్ల దూరం ఉండదు. పైగా విజయవాడ జనాభా పది లక్షలకు మించలేదు. దీంతో మెట్రో రైళ్లలో ఎవరు ప్రయాణిస్తారన్న అనుమానం కలగుతుంది. కేవలం ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయన్న కారణంతో ప్రవేశపెడితే నష్టాలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారన్న ప్రశ్నలు వినపడుతున్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చిన్ లలో సక్సెస్ అయిన మెట్రో రైళ్లు ఆర్థికంగా చూస్తే ఇంకా లాభాల బాట పట్టడం లేదు. అక్కడ ప్రజల జీవనశైలిలో భాగమైన మెట్రో సేవలను బాగానే ప్రజలు వినియోగించుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. ఈ మూడు నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మెట్రో రైళ్లు బాగా ఉపయోగపడుతున్నాయి. అందుకే ఆక్యుపెన్సీ శాతం ఎక్కువగా ఉంది. అలాంటిది విజయవాడలో పది లక్షల జనాభా, విశాఖలో ఇరవై లక్షల జనాభా ఉన్న నగరాలకు మెట్రో రైళ్లు అవసరమా? అన్న సందేహాలు అయితే అందరిలోనూ కలుగుతున్నాయి. విజయవాడ మెట్రో రైలు తొలి దశ వ్యయం 10,118 కోట్లు కాగా, విశాఖ మెట్రో రైలు తొలి దశ వ్యయం 11,498 కోట్ల రూపాయలు అవుతుంది. మొత్తం 21,616 కోట్ల రూపాయల అంచనాతో భారీ అంచనా వ్యయంతో వీఎంఆర్డీఏ, సీఆర్డీఏ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. విజయవాడ నగరంలో కేవలం ఏలూరు రోడ్డు, బందరు రోడ్డులో ఉన్న వారి కోసం వేల కోట్లతో మెట్రో నిర్మించడంలో హేతుబద్ధత ఆలోచించాలని కోరుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంతో మెట్రోకు కనెక్టివిటీ లేదు, అత్యధిక జనాభా నివసించే సింగ్ నగర్ ప్రాంతంతో సంబంధం లేదు. ఇన్ని వేల కోట్ల ప్రాజెక్ట్ ఎవరి కోసం నిర్మిస్తున్నారన్న ప్రశ్నలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. విశాఖపట్నం ఒకరకంగా పరవాలేదు. ఎందుకంటే కొంత రద్దీ ఉన్న నగరం కావడంతో పాటు పర్యాటకుల సంఖ్య కూడా ఎక్కువ కావడంతో ఇక్కడ మెట్రో కొంత వరకూ సక్సెస్ అవుతుందన్న ప్రభుత్వ అంచనాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాల్సి ఉంది.

# ఆ నలుగురు చుట్టే రాజకీయమంతా

తిరుపతి, ఆగస్టు4,

ఏపీలో కుల రాజకీయాలు అధికం. ఫలానా కులం ఫలానా పార్టీకి అనుకూలం అని చెప్పడమే కాదు.. తాము అభిమానించే రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటారు. అవసరం అనుకుంటే తామే రంగంలోకి దిగుతారు. ప్రపంచం నలుమూలల నుంచి తమ కులం కోసం ఏపీకి వస్తుంటారు. అంతలా మారింది ఏపీలో కుల రాజకీయం. 2024 ఎన్నికల్లో టిడిపి కోసం రంగంలోకి దిగింది కమ్మ సామాజిక వర్గం. అంతకుముందు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం రంగంలోకి దిగింది రెడ్డి సామాజిక వర్గం. 2024 ఎన్నికల్లో జనసేన కోసం రంగంలోకి దిగింది కాపు సామాజిక వర్గం. ఇలా ప్రధాన సామాజిక వర్గాలు పార్టీల వారీగా విడిపోయాయి. అయితే రెడ్డి సామాజిక వర్గం విషయంలో మాత్రం చాలా మార్పు కనిపించింది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆ సామాజిక వర్గం ఆలోచన మారింది.2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావాలని రెడ్డి సామాజిక వర్గం బలంగా కోరుకుంది. ఎంతలా అంటే ఆ సామాజిక వర్గం అహోరాత్రులు శ్రమించింది. ప్రత్యర్థి పార్టీలో రెడ్డి సామాజిక వర్గం సైలెంట్ అయ్యేలా చేసింది. ఆర్థికంగా కూడా వెన్నుదన్నుగా నిలిచింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఏమీ చేయలేదన్న భావన ఆ సామాజిక వర్గంలో ఏర్పడింది. ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయన్న ఆవేదన వారిలో ఉండిపోయింది. అదే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీసింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి సామాజిక వర్గం విషయంలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. వివిధ రంగాల్లో ఉన్న రెడ్డి సామాజిక వర్గం వారి జోలికి వెళ్లకుండా.. వారి ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న టాక్ వినిపిస్తోంది. దీంతో వైసీపీ దగ్గర ఉన్న ఆ కొద్ది రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు పూర్తిగా సైలెంట్ అయిపోయినట్లు తెలుస్తోంది.ఐదేళ్లపాటు ఆ నలుగురు మాత్రమే లబ్ధి పొందారు అన్న విమర్శ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. మిగతా సామాజిక వర్గం వారి విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా వారికి ఎటువంటి ఆర్థిక చేయూతలేదు. మరోవైపు మద్యం కుంభకోణం కేసు చూస్తుంటే ఆ స్థాయిలో లబ్ధి పొందారా.. ఆ నలుగురు సైతం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. అయితే ఇప్పుడు ఆ నలుగురి కోసం రెడ్డి సామాజిక వర్గాన్ని కూడదీసే ప్రయత్నం చేశారు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. రెడ్డి సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందని.. సంఘటితం చేసే ప్రయత్నం చేశారు. కానీ రెడ్డి సామాజిక వర్గం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం మాత్రం దక్కడం లేదు. ఆ స్థాయిలో మీరు ఆదాయం పొందితే.. మేం పోరాటం చేయాలా? మాకు ఒక్క రాజకీయ ప్రయోజనం అయినా చేకూర్చారా? అంటూ వారంతా నిలదీస్తున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చాలామంది రెడ్డి సామాజిక వర్గం నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. ఆపై వివిధ రంగాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం నుంచి మొండి చేయి తగిలింది. మద్యం వ్యాపారం చేసుకుందామంటే ప్రభుత్వ పాలసీని మార్చేశారు. ప్రభుత్వమే నేరుగా నడుపుకునేలా చేశారు. అందులో కూడా ఆ నలుగురే లబ్ధి పొందారు. ఇసుక, మైనింగ్ గురించి చెప్పనవసరం లేదు. అందులో కూడా ఒకరిద్దరు మాత్రమే లబ్ధి పొందారు. పోనీ ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టు దక్కించుకుంటే బిల్లులు చేయలేదు. ఇలా అన్నింట తమకు అన్యాయం జరిగిందన్న ఆవేదన రెడ్డి సామాజిక వర్గంలో ఉంది. అందుకే ఇప్పుడు వారు ముందుకు రావడం లేదు. అయితే రెడ్డి సామాజిక వర్గంతో పోల్చితే కమ్మ సామాజిక వర్గంలో ఐక్యత కనిపిస్తోంది.

# వరికుంటపాడు పోలీస్ స్టేషన్ ముట్టడి

నెల్లూరుసోమవారం ఉదయం పేరయ్య అనే టిడిపి నాయకుడు వరికుంటపాడు పోలీస్టేషన్ వద్ద పోలీసు విచారణలో వుండగా గుండెపోటుతో కుప్ప కూలడం తో ఆయన పరిస్థితి విషమంగా వుంది. పోలీసు వేధింపుల తోనే పేరయ్య గుండెపోటుకు గురయ్యారని గ్రామస్తులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ ముట్టడికి ప్రయత్నించారు. దీంతో వరికుంటపాడు పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్ ముట్టడికి గ్రామస్తులు ప్రయత్నం తో పరిస్థితులు నివురు గప్పిన నిప్పులా మారాయి.. గత కొన్ని రోజులుగా నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం లోని జడదేవి, వరికుంటపాడు మండలం జంగం రెడ్డి పల్లి, ఆంధ్రవారి పల్లి కు సంబంధించిన ప్రజలు తమ ప్రాంతంలో మైనింగ్ చేపట్టవద్దని మైనింగ్ వద్దు ప్రాణాలే ముద్దు అనే నినాదంతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.

# టార్గెట్ జగదీశ్వర్ రెడ్డి...

నల్గొండ, ఆగస్టు4,

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డైరెక్ట్ గా బీఆర్ఎస్ నేతలపై మాటల దాడికి దిగారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిపై నేరుగా ఆమె ఆరోపణలు చేయడం చూస్తుంటే ఆమె పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయాలని కోరుకుంటున్నట్లు కనపడుతుంది. జగదీశ్వర్ రెడ్డిని లిల్లీపుట్ గా అభివర్ణిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు కారు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే జగదీశ్వర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు. ఉద్యమకాలం నుంచి ఆయన కేసీఆర్ వెన్నంటే ఉన్నాడు. ఆ విషయం కవితకు తెలియంది కాదు. అదే సమయంలో తన సోదరుడు కేటీఆర్ కు కూడా జగదీశ్వర్ రెడ్డి ఆప్తమిత్రుడని కవితకు తెలుసు. అందుకే ఇక నేరుగా ఎటాక్ చేయడం ప్రారంభించినట్లుంది అయినా సరే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై అనుచా?త వ్యాఖ్యలు చేసిన వారిని కొందరు వెనకేసుకు వస్తున్నారన్ని అన్నారు. లిల్లీపుట్ నాయకుడు అంటూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఆమె మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో పార్టీని నాశనం చేసిన వాళ్లు తనపై బురద జల్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నల్లగొండలో చచ్చీచెడీ .. చావుతప్పి కన్నులొట్ట పోయి ఒక్కడే గెలిచారని అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నా బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని అన్నారు. లిల్లీపుట్ నాయకుడు వల్లనే తనపై ట్రోల్స్ చేస్తున్నా స్పందించడం లేదన్నారు. నేడు కూడా జగదీశ్ రెడ్డి ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ కు జగదీశ్వర్ రెడ్డి వెళ్లపోతున్నారు. తాను కేసీఆర్ కు రాసిన లేఖ బయటపెట్టింది ఎవరన్నది



తేలేవవరకూ తాను పార్టీకి దూరంగా ఉంటానని కల్వకుంట్ల కవిత చెప్పడం చూస్తే తాను పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవాలనే ఉద్దేశ్యం ఆమెలో స్పష్టంగా కనిపిస్తుంది. తనంతట తాను రాజీనామా చేయకుండా పార్టీ కనుక సస్పెండ్ చేస్తే తనకు సానుభూతి మాత్రం పుష్కలంగా లభిస్తుందని కవిత అంచనా వేస్తున్నారు. అందుకే ఇన్నాళ్లు కేసీఆర్ చుట్టూ దయ్యాలు.. అంటూ వ్యాఖ్యలు చేసిన కవిత ఇప్పుడు నేరుగా జగదీశ్వర్ రెడ్డిని టార్గెట్ చేయడం చూస్తుంటే తాను సస్పెండ్ కావాలని కోరుకుంటున్నట్లు కనపడుతుంది. తన కోపమంతా సోదరుడు కేటీఆర్ పైనే. అయితే నేరుగా కేటీఆర్ పేరు ప్రస్తావించకుండా జగదీశ్వర్ రెడ్డి పేరుతో విమర్శలకు దిగి ఒకరకంగా పార్టీ నాయకత్వానికి సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో... స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్వకుంట్ల కవిత స్పీడ్ పెంచారని ఎవరికైనా ఇట్లే అర్థమవుతుంది. టీవీ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ తన ప్రయాణంపై కూడా ఆమె స్పష్టత నిచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరొకవైపు బీఆర్ఎస్ కూడా ఆచితూచి కవిత విషయంలో వ్యవహరిస్తుంది. తాము పట్టించుకోనట్లు వదిలేసినా, కవిత కాలు దువ్వడానికి కారణం గుర్తించి నాయకత్వం కూడా నెమ్మదిగానే అడుగులు వేయాలని నిర్ణయించినట్లుంది. అందుకే కవిత తనపై చేసిన విమర్శలకు జగదీశ్వర్ రెడ్డి చాలా హుందాగా సమాధానమిచ్చారు. సంయమనం ప్రదర్శించారు. కేసీఆర్ ను కలసి వచ్చిన తర్వాత మీడియా సమావేశం పెట్టి జగదీశ్వర్ రెడ్డి తన ఉద్యమ ప్రస్తానంపై కవితమ్మకు ఉన్న జ్ఞానానికి జోహార్లని, ఆమె చేసిన ప్రయత్నాలకు తాను సానుభూతిని తెలియచేస్తున్నానని మాత్రమే చెప్పి వదిలేశారు. దీన్ని బట్టి చూస్తుంటే కవిత విషయంలో కాస్త ఓపిగ్గా వేచి చూడటమే బెటరని గులాబీ పార్టీ అధినేత భావిస్తునట్లు స్పష్టంగా కనపడుతుంది.

షాకింగ్ రియాక్షన్

నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి ఆమెకు ఉన్న జ్ఞానానికి జోహార్లు. నేను చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు గెలిచాను. కానీ కొందరు అసలు గెలవలేదు కదా. ఈమధ్య చాలాసార్లు నేను కేసీఆర్ గారిని కలిశాను. అసలు కవిత గురించి చర్చ జరగలేదు. అదే విషయాన్ని ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పాను. గత పాతిక సంవత్సరాలుగా పార్టీలో క్రమశిక్షణ ఉన్న సైనికుడిగా పనిచేస్తున్నాను. 2001 నుంచి ఇప్పటివరకు కుమ్మడి నల్గొండ జిల్లాలో గెలుపులకు, ఓటములకు నేనే బాధ్యత తీసుకున్నాను. గెలిచినప్పుడు క్రెడిట్ తీసుకోలేదు. ఓడిపోయినప్పుడు పారిపోలేదు. కెసిఆర్ ను, భారత రాష్ట్ర సమితిని బదనాం చేసే విధంగా కవిత మాటలు ఉన్నాయి. రేవంత్, రాధాకృష్ణ మాట్లాడినట్టుగానే ఆ వ్యాఖ్యలు ఉన్నాయని" జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు.. కవిత వ్యవహార శైలిపై అడిగిన ప్రశ్నకు జగదీశ్వర్ రెడ్డి చాలా సులువుగా సమాధానం చెప్పారు. పార్టీలో అసలు కల్వకుంట్ల కవితపై చర్చ జరగలేదని.. అదంతా సింపుల్ వ్యవహారమని జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కవిత చాలా సీరియస్గా తీసుకున్నారు. అందువల్లే ఆమె విలేకరుల సమావేశంలో ఫైర్ బ్రాండ్ లాగా మాట్లాడారు. జగదీశ్వర్ రెడ్డి పేరు పెట్టకుండానే.. అతని విషయం గురించి ప్రస్తావించకుండానే.. లిల్లీ పూట్ అని సంబోధించారు. ఇటీవల ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ జగదీశ్వర్ రెడ్డిని మరుగుజ్జునాయకుడు అని పేర్కొన్నారు. అది అర్థం వచ్చే విధంగా కవిత కూడా విమర్శలు చేయడంతో సూర్యాపేట ఎమ్మెల్యే.. రాధాకృష్ణ పేరును, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ పేరును ప్రస్తావించారు. కవిత విమర్శలు చేయడం.. జగదీశ్వర్ రెడ్డి ప్రతి విమర్శలు చేయడంతో ప్రస్తుతానికి రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ఇది ఎక్కడదాకా వెళ్తుంది.. గులాబీ బాస్ మధ్యలో ఎంట్రీ ఇస్తారా.. స్థానిక ఎన్నికలు, వాటికంటే ముందు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. జరుగుతాయని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో.. ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# పిజీ విద్యార్థిని ఆత్మహత్య

కామారెడ్డి

బిక్కనూర్ తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ వసతి గృహంలోని గదిలో అశ్విని (24) అనే విద్యార్థిని చున్నితో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ లో పిజి తెలుగు విభాగం 2 వ సంవత్సరం చదువుతుతోంది. విద్యార్థిని స్వస్థలం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామం విద్యార్థిని మృతదేహం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు అశ్విని ఆత్మహత్యకు గల కారణాలపై హాస్టల్లో పోలీసుల ఎంక్వైరీ, ప్రిన్సిపల్ తో సహా తోటి విద్యార్థులను విచారిస్తున్నారు.

# ఈసీ మీటింగ్ కు కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 4,

ఢిల్లీలోని నిర్వచన్ సాధన్ ప్రధాన కార్యాలయంలో ఆగస్టు 5 మధ్యాహ్నం 3:00 గంటలకు దేశంలోని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందాన్ని భారత ఎన్నికల కమిషన్ అధికారికంగా ఆహ్వానించింది. ఈ ప్రతినిధి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. తారకరామారావు నేతృత్వం వహించనున్నారు. కేటీఆర్‌తో పాటు పార్టీ కీలక నేతలు, మాజీ ఎంపీలు బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఉండనున్నారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కి, ఈసీఐ కార్యదర్శి అశ్విని కుమార్ మొహల్ ఒక అధికారిక లేఖలో కోరారు. ఈ ఆహ్వానాన్ని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు కూడా పంపారు.

= కె.ఆర్. సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్

– వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు

– బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ

– బాల్క సుమన్, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత

– ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి

ఢిల్లీలో జరగనున్న ఈ కీలక సమావేశంలో ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశముందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల తరుణంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

================

# గిరిజనలకు తప్పని ఇక్కట్లు

అదిలాబాద్, ఆగస్టు 4

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీ మండలాల్లో వాగు అవతల ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని సందర్భాలలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు. తాజాగా అలాంటి ఘటన ఇందుకు ఉదాహరణగా నిలిచింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని బోర్లగూడ గ్రామానికి చెందిన జాదవ్ అశ్విని వారం రోజుల కిందట ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చారు. శనివారం తల్లిబిడ్డలను 102 వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తున్న క్రమంలో అనార్ పల్లి గ్రామ శివారులో ఉన్న వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో బిక్కుబిక్కు మంటూ బాలింతను కుటుంబసభ్యులు ఎత్తుకోగా, 102 అంబులెన్స్ పైలట్ చోలే అర్జున్ శిశువును ఎత్తుకుని వాగు దాటారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మారుమూల గ్రామస్తులకు వాగులపై వంతెనలు లేక ఇలాంటి కష్టాలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన పాలక ప్రభుత్వాలకు తమ గోడును విన్నవించిన తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని, ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి వాగు పై వంతెన నిర్మించి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారు..వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలి: ఎంఎల్‌సి కవిత

హైదరాబాద్ ఆగష్టు 4సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చంద్రుడిపై కాలు మోపిన మొట్టమొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

## -నేడు ఆయన జయంతి



( పెంద్యాల రామ్ కుమార్, మంథని )చంద్రుడిపై కాలు మోపిన మొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఇతను ఒక పూర్వపు వ్యోమగామి, పరీక్షా చోదకుడు (పైలట్), విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్, యుఎస్. నావికదళ చోదకుడు (అవియేటర్). ఇతడి మొదటి అంతరిక్ష నౌక జెమినీ 8 1966లో ప్రయోగించినప్పుడు, దీనికి ఇతను మొదటి కమాండ్ పైలట్. ఈ కార్యక్రమంలో, మొదటి మానవ సహిత అంతరిక్ష నౌక లో తోటి పైలట్ డేవిడ్ స్కాట్తో ప్రయాణించాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క రెండవ, ఆఖరి దఫా అంతరిక్ష ప్రయాణం అపోలో 11 చంద్రుడిపై యాత్ర మిషన్ కొరకు జూలై 20 1969 న ప్రయోగించబడింది. ఈ మిషన్ లో ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్ చంద్రుడిపై కాలుమోపి రెండున్నర గంటల సమయం సంచరించారు. ఆ సమయంలో మైకేల్ కాలిన్స్ కమాండ్ మాడ్యూల్ నందే ఉండి కక్ష్యలో పరిభ్రమించసాగాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ కు అంతరిక్షయాత్రల గౌరవ పతాకం ప్రసాదింపబడింది... ఆర్మ్‌స్ట్రాంగ్ ఒహియోలోని వాపకోనెటాలో ఆగస్టు 5, 1930న పుట్టి పెరిగాడు . పర్డ్యూ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ , అతను ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివాడు; అతని కళాశాల ట్యూషన్ కోసం యుఎస్ నావికాదళం హోలోవే ప్లాన్ కింద చెల్లించింది . అతను 1949లో మిడ్‌షిప్‌మ్యాన్ అయ్యాడు మరియు మరుసటి సంవత్సరం నౌకాదళ ఏవియేటర్ అయ్యాడు. అతను కొరియన్ యుద్ధంలో చర్యను చూశాడు , విమాన వాహక నౌక యుఎస్ఎస్ ఎసెక్స్ నుండి గ్రుమ్మన్ ఎఫ్9ఎఫ్ పాంథర్‌ను ఎగురవేసాడు . . సెప్టెంబరు 1951లో, తక్కువ బాంబింగ్ రన్ చేస్తున్నప్పుడు, ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క విమానం ఒక లోయకు అడ్డంగా ఉన్న యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ కేబుల్‌తో ఢీకొనడంతో దెబ్బతింది, ఇది ఒక రెక్కలో ఎక్కువ భాగాన్ని కత్తిరించింది. ఆర్మ్‌స్ట్రాంగ్ బలవంతంగా బెయిల్‌ను పొందవలసి వచ్చింది. యుద్ధం తరువాత, అతను పర్డ్యూలో తన బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేసాడు మరియు కాలిఫోర్నియాలోని ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్ వద్ద నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్ (నాసా) హై-స్పీడ్ ఫ్లైట్ స్టేషన్‌లో టెస్ట్ పైలట్ అయ్యాడు. అతను సెంచరీ సిరీస్ యుద్ధ విమానాలపై ప్రాజెక్ట్ పైలట్ మరియు ఉత్తర అమెరికా యెక్స్-15 ని ఏడుసార్లు నడిపాడు. అతను యుఎస్ ఎయిర్ ఫోర్స్ యొక్క మ్యాన్ ఇన్ స్పేస్ సూనెస్ట్ మరియు యెక్స్-20 డైనా-సోర్‌లో కూడా పాల్గొన్నాడు. మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమాలు.ఆర్మ్‌స్ట్రాంగ్ నాసా ఆస్ట్రోనాట్ కార్ప్స్‌లో రెండవ సమూహంలో చేరాడు , ఇది 1962లో ఎంపిక చేయబడింది. అతను మార్చి 1966లో జెమిని 8 యొక్క కమాండ్ పైలట్‌గా తన మొదటి అంతరిక్ష ప్రయాణాన్ని చేసాడు, అంతరిక్షంలో ప్రయాణించిన నాసా యొక్క మొట్టమొదటి పౌర వ్యోమగామిగా నిలిచాడు. పైలట్ డేవిడ్ స్కాట్‌తో ఈ మిషన్ సమయంలో , అతను రెండు అంతరిక్ష నౌకలను మొదటి డాకింగ్ చేశాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ తన రీ-ఎంట్రీ కంట్రోల్ ఫ్యూయెల్‌లో కొంత భాగాన్ని ఇరుక్కుపోయిన థ్రస్టర్ వల్ల ఏర్పడే ప్రమాదకరమైన రోల్‌ను స్థిరీకరించడానికి ఉపయోగించిన తర్వాత మిషన్ రద్దు చేయబడింది. అపోలో 11 యొక్క కమాండర్‌గా ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క రెండవ మరియు చివరి అంతరిక్షయానం కోసం శిక్షణ సమయంలో , అతను లూనార్ ల్యాండింగ్ రీసెర్చ్ వెహికల్ నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది.క్రాష్‌కి క్షణాల ముందు. జూలై 20, 1969న, ఆర్మ్‌స్ట్రాంగ్ మరియు అపోలో 11 లూనార్ మాడ్యూల్ పైలట్ బజ్ ఆల్డ్రిన్ చంద్రునిపై ల్యాండ్ చేసిన మొదటి వ్యక్తులు అయ్యారు , జులై 20, 1969న మానవ జాతి చరిత్రలో ఓ అద్భుతం ఆవిష్కృతమైంది. అప్పటివరకు భూగోళానికే పరిమితమైన మనిషి తన ప్రస్థానాన్ని మరో ప్రపంచంలో ప్రారంభించాడు. తొలిసారిగా చందమామను అందుకున్నాడు. లక్షల మంది శ్రమ, కోట్లాది మంది ఆశలు, ఆకాంక్షలు నెరవేరిన శుభదినం. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన అపోలో-11 వ్యోమనౌక ద్వారా వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైకెల్ కొల్లిన్స్, ఎడ్విన్ ఇ ఆల్డ్రిన్‌ను చంద్రుడిపైకి పంపింది. వీరిలో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మొదటిగా చంద్రుడిపై కాలు మోపి రికార్డులకు ఎక్కాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ అడుగుపెట్టిన 20 నిమిషాల తర్వాత.. ఆల్డ్రిన్ చంద్రుడిపై కాలు మోపాడు. వాళ్లు దాదాపు 21 గంటలు చంద్ర మండలంపై గడిపారు.ఇక, చంద్రుడిపై ఏముందో తెలుసుకోడానికి తొలిసారిగా ప్రయోగాలు చేసిన దేశం.. రష్యా. సోవియట్ 1957లో తొలి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించింది. 1959లో లూనా-2 ద్వారా చంద్రుడిపై తొలిసారి ఉపగ్రహాన్ని పంపింది. ఇది విజయవంతం కావడంతో 1961 ఏప్రిల్ 21న ఇద్దరు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపి చరిత్ర సృష్టించింది. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న అమెరికా నేరుగా వ్యోమగాములను పంపాలనే సాహోసేత నిర్ణయం తీసుకుంది. చంద్రుడిపైకి మానవ సహిత యాత్ర కోసం నాసా అపోలో మిషన్ చేపట్టింది. దీనికోసం దాదాపు 2,500 కోట్ల డాలర్లు ఖర్చుచేయగా, దాదాపు 4 లక్షల మంది నిపుణులు పనిచేశారు.1969 జులై 16న జాన్ ఎఫ్ కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శాటర్న్-5 అనే రాకెట్ ద్వారా అపోలో-11 వ్యోమనౌక అంతరిక్షంలోకి పంపారు. 110 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జులై 20న అపోలో-11 చంద్రుడిపై దిగింది. వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైకెల్ కొలిన్స్ లూనార్ మాడ్యూల్‌లో చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టారు. మరో వ్యోమగామి బజ్ ఆల్డ్రిన్ కమాండ్ మాడ్యూల్‌లో ఉండి వారిని తిరిగి సురక్షితంగా భూమికి చేర్చడానికి సహకరించారు. లూనార్ మాడ్యూల్ చంద్రుడి ఉపరితలంపై ఉన్న సీ ఆఫ్ ట్రాన్‌క్విలిటీ అనే ప్రాంతంలో దిగింది.ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుడిపై దిగిన 20 నిమిషాల తర్వాత కొలిన్స్ అడుగుపెట్టాడు. 'ఇది మనిషిగా ఒక చిన్న అడుగు.. మానవాళికి మాత్రం భారీ గెంతు' అని ఈ సందర్భంగా ఆర్మ్‌స్ట్రాంగ్ గట్టిగా అరిచారు. చంద్రుడి ఉపరితలంపై దాదాపు రెండు గంటలు గడిపారు. అక్కడ అమెరికా జెండాను నాటారు. చంద్ర శిలలు, మట్టి నమూనాలను సేకరించి, ఫొటోలు తీసుకొని, ప్రయోగ పరికరాలను అక్కడ వదిలేసి తిరుగు ప్రయాణమయ్యారు. అక్కడ నుంచి బయలుదేరిన నాలుగు రోజుల తర్వాత జులై 24న పసిఫిక్ మహాసముద్రంలోకి అపోలో-11 సురక్షితంగా దిగింది.వ్యోమగాములు చంద్రుడి ఉపరితలం నుంచి సేకరించిన దాదాపు 21.5 కిలోల రాళ్లు, మట్టి నమూనాలను పరిశోధనల కోసం వివిధదేశాలకు నాసా పంపిణీ చేసింది. ఆస్ట్రోనాట్లు చంద్రుడిపై దిగడాన్ని టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, ప్రపంచవ్యాప్తంగా 65 కోట్ల మంది దీన్ని వీక్షించినట్లు అంచనా. నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ టెలిఫోన్-రేడియో ట్రాన్స్‌మిషన్ ద్వారా వ్యోమగాములతో మాట్లాడారు. వైట్‌హౌస్ నుంచి చేసిన చారిత్రక ఫోన్‌కాల్ ఇది అని అభివర్ణించారు. అప్పట్లో వాళ్లు ఉపయోగించిన గైడెన్స్ సిస్టమ్ కేవలం 64 కేబీ మెమరీ ర్యామ్‌తోనే పనిచేయడం గమనార్హం. అంటే, మన స్మార్ట్ ఫోన్‌లోని ఉన్న మెమరీ కంటే చాలా తక్కువ. అప్పుడప్పుడే టెక్నాలజీ ఓనమాలు నేర్చుకుంటున్న సమయంలో నాసా ఏకంగా మనిషిని చంద్ర మండలంపై పంపిందంటే సాధారణ విషయం కాదు.... ఆర్మ్‌స్ట్రాంగ్ మొదటిసారి చంద్రుని ఉపరితలంపైకి అడుగుపెట్టినప్పుడు, అతను ప్రముఖంగా ఇలా అన్నాడు: "ఇది మనిషికి ఒక చిన్న అడుగు, మానవజాతికి ఒక పెద్ద ఎత్తు." ఇది ప్రపంచవ్యాప్తంగా 530 మిలియన్ల మంది వీక్షకులకు ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. అపోలో 11 అంతరిక్ష పోటీలో యుఎస్ విజయాన్ని సమర్థవంతంగా నిరూపించింది, 1961లో అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ ప్రతిపాదించిన జాతీయ లక్ష్యాన్ని నెరవేర్చడం ద్వారా , దశాబ్దం ముగిసేలోపు "చంద్రునిపై మనిషిని దింపడం మరియు భూమికి సురక్షితంగా తిరిగి రావడం". కాలిన్స్ మరియు ఆల్డ్రిన్‌లతో పాటు, ఆర్మ్‌స్ట్రాంగ్‌కు ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ ద్వారా ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం లభించింది మరియు 1969 కొలియర్ ట్రోఫీని అందుకున్నారు . ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్ అతనికి 1978లో కాంగ్రెషనల్ స్పేస్ మెడల్ ఆఫ్ ఆనర్‌ను అందించాడు , అతను 1979లో నేషనల్ ఏవియేషన్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించబడ్డాడు మరియు అతని మాజీ సిబ్బందితో కలిసి 2009 లో కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ అందుకున్నాడు.అతను 1971లో నాసా నుండి వైదొలిగిన తర్వాత, ఆర్మ్‌స్ట్రాంగ్ 1979 వరకు సిన్సినాటి విశ్వవిద్యాలయంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో బోధించాడు . అతను అపోలో 13 ప్రమాద పరిశోధనలో మరియు రోజర్స్ కమిషన్‌లో పనిచేశాడు , ఇది స్పేస్ షటిల్ ఛాలెంజర్ విపత్తును పరిశోధించింది. ఆగష్టు 25, 2012లో ఆర్మ్‌స్ట్రాంగ్ 82 సంవత్సరాల వయస్సులో కరోనరీ బైపాస్ సర్జరీ వల్ల ఏర్పడిన సమస్యల కారణంగా మరణించాడు.

# రాష్ట్రపతితో వరుసభేటీలు

## ఏం జరుగుతోంది...

న్యూఢిల్లీ, ఆగస్టు 4,

దేశంలో రాజకీయ వేడి రాజుకుంటున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వేర్వేరుగా భేటీ కావడం చర్చనీయాంశమైంది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో.. మణిపూర్ అంశంపై ప్రతిష్టంభన నెలకొన్న వేళ ఈ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాష్ట్రపతి పాలన పొడిగింపు, ఉపరాష్ట్రపతి ఎన్నిక వంటి అంశాలపై చర్చ జరిగి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వేర్వేరుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కావడం జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. ఆదివారం సాయంత్రం వేళ అమిత్ షా రాష్ట్రపతిని కలవగా, అంతకు ముందు మధ్యాహ్నం ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ఆమెతో భేటీ అయ్యారు. ఒకే రోజు అది కూడా కొన్ని గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు కీలక సమావేశాలు దేశ రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిచ్చాయి. సాధారణంగా ఎప్పుడో ఓసారి ఇలాంటి ఉన్నత స్థాయి సమావేశాలు జరుగుతుంటాయి. కానీ ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నడుస్తుండడం, ప్రతిపక్షాల ఆందోళనలతో సభల్లో ప్రతిష్టంభన ఏర్పడిన నేపథ్యంలో ఈ భేటీలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.రాష్ట్రపతి కార్యాలయం ఈ సమావేశాల వివరాలను అధికారికంగా వెల్లడించినప్పటికీ.. వాటి వెనుక గల ఖచ్చితమైన కారణాలను మాత్రం తెలియజేయలేదు. దీనిపై రాజకీయ వర్గాలు, విశ్లేషకులు రకరకాల కోణాల్లో ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా లోక్‌సభలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించే బిల్లుకు ఆమోదం లభించిన తర్వాత ఈ భేటీలు జరగడం గమనార్హం. అంతేకాకుండా పార్లమెంటులో అనేక రాజకీయ అంశాలపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో దేశ అత్యున్నత నాయకులు రాష్ట్రపతితో సమావేశం కావడం, కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సంప్రదింపులు జరిపి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. ఈ సమావేశాలు ప్రధాని మోదీ ఇటీవల విదేశీ పర్యటనలైన యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవులకు వెళ్లిన తర్వాత జరగడం కూడా ఒక ముఖ్యమైన అంశంగా నిలుస్తోంది. తన పర్యటనల వివరాలను రాష్ట్రపతికి వివరించి ఉంటారని భావిస్తున్నారు. అలాగే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం కూడా ఈ భేటీకి మరో కారణమై ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియపై కూడా ఈ సమావేశాల్లో చర్చించి ఉండవచ్చని తెలుస్తోందిభారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ కార్యకలాపాలు, ప్రభుత్వ నిర్ణయాలు, దేశ భద్రతకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వ అధినేతలు రాష్ట్రపతికి సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే ప్రధాని, హోంమంత్రి రాష్ట్రపతిని కలిసి ప్రస్తుత పరిణామాలపై చర్చించి ఉంటారని తెలుస్తోంది. ఈ భేటీలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో.. అందులోనూ దేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సమయంలో జరగడం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో మరింత ఆసక్తిని పెంచింది.

# అపోలోలో నూతన క్లబ్‌లు ప్రారంభం

## కొత్త క్లబ్‌ల లోగోలను ఆవిష్కరించిన వీసీ డా. హెచ్. వినోద్ భట్


చిత్తూరు, ఆగస్టు 4ః

విద్యార్థుల ప్రతిభను మరింత మెరుగుపర్చేందుకు, అపోలో యూనివర్సిటీ మరో మూడు కొత్త క్లబ్‌లను ప్రారంభించింది. యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ కోడింగ్ క్లబ్, కెరీర్ కాటలిస్ట్ క్లబ్, పబ్లిక్ స్పీకింగ్ క్లబ్‌లను అధికారికంగా ప్రారంభించి, వాటి ప్రత్యేక లోగోలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా. వినోద్‌భట్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిమితిని దాటి, ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా సాధించాలని. క్లబ్‌లు యువతలో సృజనాత్మకతను పెంపొందించి, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే వేదికలు కావాలని పేర్కొన్నారు. అలాగే సమకాలీన యుగంలో కోడింగ్, కమ్యూనికేషన్, కెరీర్ ప్రిపరేషన్ ముఖ్యమైందని, విద్యార్థులు వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్టూడెంట్ ఎఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎస్.ఎస్. షాని, నూతన క్లబ్‌ల ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎ.బి. మంజు, డాక్టర్ సి. పక్కిరయ్య, మహ్మద్ ఇమ్రాన్, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు నూతన క్లబ్‌ల లక్ష్యాలు, కార్యచరణల గురించి వివరించడంతో పాటు ప్రదర్శనలు నిర్వహించారు.

# శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం

హైదరాబాద్ ఆగష్టు 4

జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (ఖీూ) స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం



మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తీగలాగితే...

బెంగళూరు, ఆగస్టు 4

పక్షం రోజులుగా వార్తల్లో నిత్యం వినిపిస్తున్న పేరు ధర్మస్థల.. పరమ శివుడు మంజునాథుడిగా కొలువై ఉన్న పవిత్ర క్షేత్రం అది. కానీ, అక్కడ గతంలో పనిచేసిన ఓ పారిశుధ్య కార్మికుడు తాజాగా బయట పెట్టిన అపవిత్ర పనులు చర్చనీయాంశమయ్యాయి. వాటిపైనే పోలీసులు విచారణ జరుపుతున్నారు. కర్నాటక ప్రభుత్వం కూడా సిట్ ఏర్పాటు చేసింది. తాజాగా ఈకేసులో లభించిన ఆధారాలు ఇప్పుడు కీలకంగా మారాయి..కర్ణాటకలోని ధర్మస్థల, ఒక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ప్రదేశం, ఇప్పుడు దారుణమైన నేరాల కేంద్రబిందువుగా మారింది. ఈ ప్రాంతంలో యువతులపై జరిగిన అత్యాచారాలు, హత్యలను మాజీ పారిశుధ్య కార్మికుడు బయటపెట్టాడు. అతడు పోలీసులకు చేసిన ఫిర్యాదుగ్ర్భాంతికర విషయాలను బయటపెట్టింది. ఈ పుణ్యక్షేత్రం నీడలో జరుగుతున్న నేరాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. యువతులు, స్థానిక మహిళలు అత్యాచారానికి గురై, ఆ తర్వాత హత్య చేయబడి, ఆధారాలను దాచిపెట్టే క్రూరత్వం ఈ కేసులో బహిర్గతమైంది.ఈ కేసు బయటకు రావడానికి కారణం ఒక మాజీ పారిశుద్ధ్య కార్మికుడి ధైర్యం. అతని ఫిర్యాదు దర్యాప్తును ప్రారంభించింది, దీనితో ధర్మస్థలలో దాగిన భయంకర నిజాలు బహిర్గతమయ్యాయి. ధర్మస్థల కేసు సమాజంలో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. పుణ్యక్షేత్రాల వంటి 'పవిత్ర' ప్రదేశాల్లో కూడా ఇటువంటి నేరాలు జరగడం రక్షణలో లోపాలను బట్టబయలు చేస్తుంది. న్యాయవ్యవస్థ ఈ కేసులో ఎలా స్పందిస్తుంది? బాధితులకు న్యాయం జరుగుతుందా? ఇవి ప్రస్తుతం కీలకమైన ప్రశ్నలు. అంతేకాక, స్థానిక సమాజంలో ఈ ఘటనలు సృష్టించిన భయం, అవిశ్వాసం దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి.

## మల్లు రవి వర్సెస్ జూపల్లి...

### లొల్లి...మాములుగా లేదుగా

మహబూబ్ నగర్, ఆగస్టు 4,

కాంగ్రెస్ లో ఉన్నంత స్వాతంత్ర్యం మరే పార్టీలో ఉండదు.. వాళ్లు తిట్టుకోవచ్చు.. కొట్టుకోవచ్చు. అధిష్టానంపై బండ బూతులు తిట్టొచ్చు. మళ్లీ సోదాహరణంగా నవ్వుతూ మాట్లాడుకోవచ్చు. అదో సముద్రం అంతే.. తిట్టుకుంటారు.. కొట్టుకుంటారు. కలిసి ఉంటారు. తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పబ్లిక్ గా ఆగ్రహం వ్యక్తం చేయడం వైరల్ అవుతోంది.తెలంగాణ రాజకీయాల్లో



మరోసారి కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు వెలుగులోకి వచ్చాయి. కొల్లాపూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చేసిన వ్యాఖ్యలు, ఆ పార్టీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఆయన చేసిన విమర్శలు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బహిరంగ సభలో మల్లు రవి ప్రసంగిస్తున్న సమయంలో "స్పీచ్ తొందరగా ముగించండి" అనే సందేశం ఒక నాయకుడు తెచ్చి ఇవ్వడంతో మల్లు రవి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆయన,నేను ఇక్కడకి జూపల్లి కృష్ణారావు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి రాలేదు. నేను ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి వెళ్లకుండా ప్రజల కోసం, మంచి చేయాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాను. మీరు నన్ను ఆపమంటారా?" అంటూ గట్టిగా చెప్పారు. "సొల్లు చెప్పడానికి రాలేదు? ప్రజల కోసం మాట్లాడడానికి వచ్చాను" అని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి దిగిన జూపల్లి కృష్ణారావు మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే, పార్టీకి నిబద్ధులైన సీనియర్ నేతలు, పార్టీలో కొత్తగా వచ్చిన వారికి అవకాశం కూడా లభించకపోతుండటంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ సంఘటనను చూసి చాలామంది రాజకీయ విశ్లేషకులు "ఇది కాంగ్రెస్ ప్రత్యేకతే" అని అంటున్నారు.ఈ ఘట్టం వల్ల పార్టీ లోపలున్న అసంతృప్తి బహిరంగం అయిందనే చెప్పాలి. మల్లు రవి స్థాయి నాయకుడు ఇలా బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేయడం గమనించదగిన విషయం. తదుపరి ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలో అనేక విభేదాలు బయటపడే అవకాశముంది.మల్లు రవి వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతున్నా, ఇది కాంగ్రెస్ శైలీ రాజకీయాల్లో అటు చూసే ప్రసంగం. తిట్టుకుంటూ, నొచ్చుకుంటూ, అయినా కలిసే ముందుకు సాగే పార్టీగా కాంగ్రెస్ నిరూపించుకుంటుందా? లేక ఇలాంటి సంఘటనలే చీలికలకు దారితీస్తాయా? అన్నది వేచిచూడాల్సిందే.నువ్వు పెట్టే చికెన్ కూర, చేపల ఫ్రై తినడానికి, సొల్లు చెప్పడానికి రాలేదు.. ప్రజలకు మంచి చేస్తామని చెప్పడానికి వస్తే తొందరగా ముగించమంటారా

మంత్రి జూపల్లి కృష్ణారావుపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆగ్రహం?

# ఐదు రాష్ట్రాలు బాగుపడేది ఎప్పుడు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

బీమార్.. లేదా బీమారీ.. ఈ పదం ఎక్కువగా తెలంగాణలో వాడతారు. ఉర్దూ పదమైన బీమార్ అంటే.. రోగం అని అర్థం. కరలా, ఇతర వ్యాధులు ప్రబలిన సమయంలో దీనిని ఎక్కువగా వాడారు. అయితే ఇప్పుడు ఉత్తరాదికి చెందిన మూడు ఉమ్మడి రాష్ట్రాలను బీమార్ రాష్ట్రాలుగా పిలుస్తున్నారు. బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు రాజకీయంగా దేశాన్ని శాసించే స్థాయిలో ఉన్నప్పటికీ, ఆర్థిక, సామాజిక పురోగతిలో వెనుకబడి ఉన్నాయి. అందుకే ఈ రాష్ట్రాలను ఆర్థికవేత్తలు (బీమార్ = అనారోగ్యం) రాష్ట్రాలుగా పేర్కొంటారు, ఇది వీటి అభివృద్ధి స్థాయిని సూచిస్తుంది.బీమార్ రాష్ట్రాలు జనాభా పరంగా దేశంలోనే అత్యధిక భాగాన్ని కలిగి ఉన్నాయి, కానీ ఆర్థిక సూచికల్లో వెనుకబడి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో పేదరికం, నిరుద్యోగం, పోషకాహార లోపం వంటి సమస్యలు ఇప్పటికీ ప్రబలంగా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అంతరం ఎక్కువగా ఉంది. పట్టణ కేంద్రాలలో కొంత మెరుగైన సౌకర్యాలు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ రాష్ట్రాలలో పారిశ్రామికీకరణ స్థాయి తక్కువగా ఉంది. ఈ కారణంగా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పరిమితం, యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ రాష్ట్రాలలో మానవాభివృద్ధి సూచిక దేశ సగటు కంటే తక్కువగా ఉంది.బీమార్ రాష్ట్రాలు ఎందుకు ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి? దీనికి చారిత్రక, రాజకీయ, మరియు సామాజిక కారణాలు ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం ఈ రాష్ట్రాలలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పరిమితంగా ఉండటం వల్ల పారిశ్రామికీకరణ వెనుకబడింది. బ్రిటిష్ పాలనలో కూడా ఈ ప్రాంతాలు పెద్దగా అభివృద్ధి చెందలేదు. ఈ రాష్ట్రాలలో గత కొన్ని దశాబ్దాలలో రాజకీయ అస్థిరత, అవినీతి, స్వలాభాపేక్షలు అభివృద్ధి పథకాల అమలును దెబ్బతీశాయి. అధిక జనాభా వృద్ధి రేటు వల్ల విద్య, ఆరోగ్యం, ఉద్యోగ అవకాశాలు అందించడంలో ప్రభుత్వాలు తడబడుతున్నాయి. ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉంది, కానీ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి సౌకర్యాల కొరత వల్ల ఉత్పాదకత తక్కువగా ఉంది.ఈ బీమార్ రాష్ట్రాల నుంచి దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు వలసలు గణనీయంగా పెరిగాయి. ఈ వలసలకు ఆర్థిక పరిస్థితి ఒక కీలక కారణం. దక్షిణ రాష్ట్రాలలో ఐటీ, తయారీ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు యువతను ఆకర్షిస్తున్నాయి. దక్షిణ రాష్ట్రాలలో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు బీమార్ రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇది కుటుంబాలను వలసకు ప్రోత్సహిస్తోంది. దక్షిణ రాష్ట్రాలలో సామాజిక, రాజకీయ స్థిరత్వం, మహిళల భద్రత, మత సామరస్యం వంటి అంశాలు వలసలకు ఆకర్షణీయంగా ఉన్నాయి.

# 15 నుంచి అమల్లోకి ఫాస్టాగ్ ఇయర్లీ

ముంబై, ఆగస్టు 4,

నేషనల్ హైవేలపై జర్నీ చేయాలంటే టోల్ ఫీజు చెల్లించాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయలేం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది. ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు చేసింది. ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఆగస్టు 15 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే పాస్ తీసుకునే ముందు మీరు దానికి అర్హులా..? కాదా అనే విషయం తెలుసుకోవాలి.మీరు ఈ పాస్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. కానీ మీ వాహనం ఎంఉంఔ డేటాబేస్‌లో చెల్లుబాటులో ఉండాలి. ఫాస్టాగ్ స్టిక్కర్‌ను వాహనం యొక్క విండ్‌షీల్డ్‌పై అతికించాలి. వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు వంటి కొన్ని షరతులు ఉన్నాయి. ఫాస్టాగ్‌లో ఛాసిస్ నంబర్ మాత్రమే నమోదు చేస్తే.. దానిపై వార్షిక పాస్ ఇవ్వరు. దీని కోసం మీరు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేయించాలి.ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే చెల్లుతుంది. ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేసే ముందు ఎంఉంఔ డేటాబేస్‌తో కన్ఫార్మ్ చేసుకుంటారు. ఒకవేళ వాణిజ్య వాహనం ఈ పాస్‌ను ఉపయోగిస్తే.. అది ఎటువంటి నోటీసు లేకుండా వెంటనే రద్దు చేయబడుతుంది.ఈ పాస్ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే యొక్క టోల్ ప్లాజాలలో మాత్రమే చెల్లుతుంది. మీరు రాష్ట్ర రహదారి లేదా స్థానిక సంస్థ నిర్వహించే ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌లో దీనిని ఉపయోగించలేరు.లేదు. ఈ పాస్ ట్రాన్స్‌ఫర్ అవ్వదు. ట్యాగ్ అతికించిన వాహనానికి మాత్రమే చెల్లుతుంది. పాస్‌ను ఇతర వాహనంలో ఉపయోగిస్తే వెంటనే రద్దు చేస్తారు.పేమెంట్ కట్టాక.. రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లు నేషనల్ హైవేలపై ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులు.. (ఏది ముందుగా పూర్తయితే అది) ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత.. పాస్ సాధారణ ఫాస్ట్‌ట్యాగ్‌గా మారుతుంది

# సిటీలో సిగ్నల్ ఫ్రీ అడుగులు

హైదరాబాద్, ఆగస్టు 4

హైదరాబాద్ కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రూ.1090 కోట్లతో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించడానికి జీహెచ్‌ఎంసీ సిద్ధమవుతోంది. ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతినకుండా కొత్త డిజైన్లను రూపొందించారు. ఈ ప్రాజెక్టు కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉండగా.. వాటిలో సగాన్ని తిరిగి నాటుతారు. మరోవైపు.. ఏఓసీ రోడ్ల సమస్యకు పరిష్కారంగా 6 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌కు టెండర్లు పిలిచారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్యగా మారింది. కొన్ని ప్రాంతాల్లో అయితే కి.మీ మేర సిగ్నళ్ల వద్ద బారులు తీరాల్సిన పరిస్థితి. పెరుగుతన్న నగర జనాభా, వాహనాల వినియోగం పెరగటంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. దీంతో నగరంలో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల నిర్మాణానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఇవి అందుబాటులోకి రావటమే కాకుండా ట్రాఫిక్ కష్టాలను దాదాపుగా తీరుస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్ నడిబొడ్డున కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు అందుబాటులోకి రానున్నాయి.కాసు బ్రహ్మానంద రెడ్డి (కేబీఆర్) పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కీలక ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. సుమారు రూ.1090 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులను చేపట్టేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. గతంలో ఈ ప్రాజెక్టుపై దాఖలైన న్యాయస్థాన కేసులన్నీ కొలిక్కి రావడంతో, కొత్త డిజైన్లతో ఈ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో గాఖీఆఖ కింద రూపొందించిన డిజైన్ల ప్రకారం పనులు చేపడితే, పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతింటుందని, పెద్ద సంఖ్యలో చెట్లను తొలగించాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అనేక కేసులు కూడా నమోదయ్యాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రభుత్వం పాత డిజైన్లను మార్చి కొత్త ప్రణాళికలను రూపొందించింది.కొత్త డిజైన్ల ప్రకారం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు సెన్సిటివ్ జోన్‌కు దూరంగా ప్రస్తుతం ఉన్న రోడ్డుపైనే నిర్మిస్తారు. ఈ మార్పుల వల్ల పర్యావరణానికి జరిగే నష్టం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ కొత్త డిజైన్ల అమలు కోసం మొత్తం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని జీహెచ్‌ఎంసీ ముఖ్య ఇంజినీరు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇందులో సగం చెట్లను వేర్వేరు ప్రాంతాల్లో తిరిగి నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించడం ఒక పెద్ద సవాలుగా మారింది. పార్కు చుట్టూ ఉన్న ఆరు కూడళ్ల వద్ద దాదాపు 307 ఆస్తులను సేకరించాల్సి ఉందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు వెంటనే ప్రారంభమవుతాయి.హైదరాబాద్‌లో మరో ముఖ్యమైన ట్రాఫిక్ సమస్య అయిన ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ రోడ్ల సమస్యకు కూడా ప్రభుత్వం పరిష్కారం చూపుతోంది. రక్షణశాఖ తరచుగా ఈ రోడ్లను మూసివేయడం వల్ల సికింద్రాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, 6 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు సీఈ భాస్కర్ రెడ్డి వెల్లడించారు. ఈ కారిడార్ పూర్తయితే.. ఏఓసీ రోడ్లతో సంబంధం లేకుండా రాకపోకలు కొనసాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని, ప్రజలకు ప్రయాణాలు సులభతరం అవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

12 ఏళ్ల తర్వాత మోక్షం

హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి ట్రాఫిక్ రద్దీ. ముఖ్యంగా బేగంపేట రోడ్డు ? రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ వంటి రద్దీగా ఉండే మార్గాల్లో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఏరియాలను ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా చెబుతుంటారు. ఇక ఈ సమస్యకు పరిష్కారంగా.. దాదాపు పుష్కర కాలం నాటి (12 సంవత్సరాల) ప్రతిపాదనలు తిరిగి పట్టాలెక్కాయి. ఎస్పీ రోడ్డు ? నెక్లెస్ రోడ్డును కలుపుతూ పాటిగడ్డ మీదుగా ఒక ఆర్ఓబీ (ఫ్లైఓవర్) నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ , దక్షిణ మధ్య రైల్వే అంగీకారానికి వచ్చాయి. ఇది నగర ట్రాఫిక్ చిక్కులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ ఆర్ఓబీ ప్రతిపాదన ఇవాళ నిన్నటిది కాదు. నగరంలో మెట్రో రైలు పనులు ప్రారంభం కావడానికి ఎంతో కాలం ముందే దీని గురించి చర్చ జరిగింది. అప్పట్లో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం కేవలం రూ. 25 కోట్లు మాత్రమే. అయితే.. వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, సహకార లోపం కారణంగా ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. ఇప్పుడు.. పెరిగిన నిర్మాణ వ్యయాలు, భూసేకరణ వంటి అంశాలతో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 80 కోట్లకు చేరింది.ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బేగంపేట వైపు నుంచి ఖైరతాబాద్, సెక్రటేరియట్ వైపు వచ్చే వారికి ఎంతో సమయం ఆదా అవుతుంది. అలాగే.. సెక్రటేరియట్ ? ట్యాంక్‌బండ్ ? ప్యారడైజ్ మార్గానికి ఇది ఒక ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసరం.జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లైఓవర్ పనులు పూర్తయితే ఎస్పీ రోడ్డుతో పాటు ఎంజీ రోడ్డులో కూడా ట్రాఫిక్‌కు ఎంతో ఉపశమనం కలుగుతుంది. మెహిదీపట్నం ? సికింద్రాబాద్ మధ్య రాకపోకల సమయం సైతం గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలోనే రైల్వే శాఖ నుంచి అనుమతులు ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. దాదాపు 7.5 మీటర్ల వెడల్పుతో ఉండే ఈ ఫ్లైఓవర్‌పై రెండు వైపులా క్యారేజ్‌వేలు, ఫుట్‌పాత్‌లు, సెంట్రల్ మీడియన్‌లు ఉండేలా గత ప్రతిపాదనలు ఉన్నాయి. అవసరాన్ని బట్టి డిజైన్‌లో మార్పుచేర్పులు చేయనున్నారు.ఈ ప్రాజెక్టు కోసం 2009లో జరిగిన ఉమ్మా సమావేశంలో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ చెరి సగం వ్యయాన్ని భరించాలని, పనులు హెచ్‌ఎండీఏ చేపట్టాలని నిర్ణయించారు. అయితే.. నిధుల కేటాయింపులో జాప్యం, బాధ్యతల బదిలీ సమస్యలతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. చివరకు, మెగాసిటీ ప్రాజెక్ట్ కింద చేపట్టాలనుకున్నా అదీ కార్యరూపం దాల్చలేదు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమోదించుకుంటాం మంత్రి పొన్నం

కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోటలో పొన్నం కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాప్ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అందుబాటులో ఉండడానికి క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. అన్ని రకాల అర్జీలు, విజ్ఞాపన పత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఆస్పత్రికి సంబంధించిన సహాయాలు, విద్యార్థులు, మహిళలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. ప్రజాపాలన ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ శాసనసభలు చేసిన చట్టాన్ని గవర్నర్ నుండి రాష్ట్రపతికి పంపించాం. బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ బీసీ నేతలు , అన్ని రాజకీయ పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఢిల్లీ వెళుతున్నాం.బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించుకుంటామన్నారు.

తెలంగాణ ఉద్యమంలో పార్టీలకతీతంగా ఎలా ఉద్యమం చేశామో..ఇప్పుడు కూడా ప్రభుత్వం తీసుకున్న గొప్ప చారిత్రాత్మక నిర్ణయాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలి. కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి మంత్రులు బీసీ ప్రజాప్రతినిధులు సానుకూలంగా కార్యాచరణ తీసుకోవాలి. ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

## క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన క్యాంప్ కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. దాదాపు 12 కోట్ల రూపాయల వ్యయంతో క్యాంప్ ఆఫీస్ సిద్ధమైంది. గతంలో క్లాక్ టవర్ సెంటర్లో పాత ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ ను, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఎనిమిది కోట్లతో నూతన కార్యాలయానికి శ్రీకారం చుట్టింది. నల్లగొండ ఎమ్మెల్యేగా గా గెలిచిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. పాత ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ కు కేటాయించారు. ఇక.. క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ ను.. మంత్రి క్యాంప్ ఆఫీస్ గా నిర్మించారు.

## అప్పో దుకాణంలో చోరీ

తిరుపతి

తిరుపతిలో అంతరాష్ట్ర దొంగల ముఠా రెచ్చిపోయింది. నిత్యం జనావాసాలు తిరిగే గాంధీరోడ్డులోని ఆప్పో దుకాణంలో ముగ్గురు ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. కారులో వచ్చిన నిందితులు గొడుగులను అడ్డం పెట్టుకుని కట్టర్ తో ఆప్పో దుకాణం తాళాలను బద్దలు కొట్టారు. దుకాణంలోకి ప్రవేశించి 50వేల రూపాయల నగదుతో పాటు క్యాష్ బ్యాక్స్ ను ఎత్తుకెళ్లారు. సిసి టివి ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు. నిందితులు కర్ణాటక వాసులుగా పోలీసులు నిర్ధారించారు.

ఆదివారం తెల్లవారుజామున జరిగిన దొంగతనంకు సంబంధించిన సిసి ఫుటేజ్ ను పోలీసులు ఈరోజు మీడియాకు విడుదల చేశారు..

## స్పోర్ట్స్ పాలసీతో తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఆగస్టు 4

పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది రేవంత్ సర్కార్.. హైదరాబాద్ ఊఎఅఅ వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.ఉద్యమంలో ముందుభాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళు , క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు.చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం..

## నల్గొండ ను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతాము

నల్గొండ:నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చుడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికిచర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.

## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ కిచ్చన్న లక్ష్మారెడ్డి హామీ..

తుక్కుగూడ, మహేశ్వరం,ఆగస్టు 4( భారత శక్తి బ్యూరో):

లెనిన్ నగర్ ప్రాంత వాసులు, మహిళలు కలిసి తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి





లక్ష్మారెడ్డిని(%ఖూ=%) కలిసి తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికులకే కేటాయించాలంటూ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్లు మరియు అసంపూర్ణంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానికులకు కేటాయించడమే మా మొదటి కర్తవ్యం,అని హామీ ఇచ్చారు. హౌసింగ్ అధికారులతో చర్చించి, పనుల పూర్తి, కాంట్రాక్టర్ల బిల్లుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదే విధంగా,ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వచ్చి మధ్యలో ఆగిపోయిన కూల్చివేసిన ఇళ్లకు,

చిన్నచిన్న అడ్జస్ట్ మెంట్స్ తో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు,రూ.5 లక్షల నిధులు విడుదలయ్యేలా కొత్త జాబితాలో చేర్చుతామన్నారు. తుమ్మలూరు, మెహబత్‌నగర్ ప్రాంతాల లబ్ధిదారుల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు ఆయన సానుకూలంగా స్పందించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వకపోవడం, ఇందిరమ్మ ఇళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం, అని విమర్శించిన కేఎల్ఆర్. ప్రస్తుతం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాలనీలో సమస్యల పరిష్కారానికి జడ్సీని కోరిన కాలనీవాసులు..




ఎల్బీనగర్ గడ్డి అన్నారం (భారత శక్తి)ఆగస్ట్ 4:

జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, సోమవారం ప్రగతినగర్ కాలనీ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ కాలనీలో 30 సంవత్సరాల క్రితం వేసిన పాత రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి గుంతలతో నిండిపోయిన పరిస్థితిని వివరించారు. ముఖ్యంగా ఇంటి నంబర్లు 11-114 నుండి H.No 11-41/5 వరకు రోడ్ పూర్తిగా దెబ్బతిన్నదని, అక్కడ కొత్త రోడ్ నిర్మాణం అత్యవసరమని తెలియజేశారు.ఈ వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్ కి అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి, సమస్యపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షులు సాంబ శివరావు, సెక్రెటరీ జగదీష్, జనార్దన్ రెడ్డి, కాలనీవాసులు రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక..





కరీంనగర్, ప్రతినిధి 4 ఆగస్టు(భారత శక్తి):

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, హుస్నాబాద్ శాసనసభ్యునిగా, కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యునిగా, లోక్ సభ పరిధిలోనీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఉన్న కార్యాలయాన్ని నూతనంగా నిర్మించి,నేడు ప్రారంభించుకోవడం జరిగిందనీ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని పొన్నం కాంప్లెక్స్ లో నిర్మించిన మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గంలోని ప్రజానమస్యల ప్రజా సమస్యల పరిష్కారంతోపాటుగా సిబ్బందితో సహా ఆర్జీలు, విజ్ఞాపన పత్రాలు, సీఎం సహాయనిధి దరఖాస్తుల స్వీకరణ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం అందుబాటులో ఉంటుందనీ చెప్పారు. ముఖ్యమంత్రి, పిసిసి గార్ల నాయకత్వంలో ఈ కార్యాలయం అన్ని రకాల వేదికగా ఉంటుందన్నారు. ప్రజలందరూ ఈ కార్యాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం నగరంలోని భగత్ నగర్ లోగల శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి సన్నిధానంలో దాతల సహకారంతో 19లక్షలతో నిర్మించిన శ్రీ సితారామ కళ్యాణ మండపాన్ని ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ తో కలిసి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అలాగే కాంగ్రెస్ నేత కోహెడ మండల మాజీ ఎంపీపీ రాచకొండ చక్రధర్ ఆధ్వర్యంలో 35లక్షల రూపాయలతో అయ్యప్పస్వామి ఆలయ మండపాన్ని పునర్ నిర్మాణం చేస్తామని ఛైర్మన్ మంత్రికి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, పడాల రాహుల్, గడ్డం విలాస్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మల్యాల సుజిత్, యం. డి.తాజ్, ఆకుల ప్రకాష్, పడిశెట్టి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ..



మహేశ్వరం, ఆగస్టు 4( భారత శక్తి బ్యూరో):

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి



కట్టుబడి ఉన్నదని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ రేషన్ కార్డులను అందజేయడమే లక్ష్యంగా, ఆగస్టు 5 మధ్యాహ్నం 12 గంటలకు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమం మల్లాపూర్ - ఆర్సీఐ రోడ్డులోని యేల్మేటి అమరేందర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరగనుంది.ఈ మేరకు కేఎల్ఆర్ బాలాపూర్ మండల అధికారులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించారు.

కార్యక్రమంలో భాగంగా, మంత్రి శ్రీధర్ బాబు లబ్ధిదారులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనంలో పాల్గొననున్నారు.

రేషన్ కార్డుల పంపిణీ అనంతరం, మిగిలిన కార్డులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇంటికి స్వయంగా చేరవేస్తారు అని కేఎల్ఆర్ తెలిపారు. రానివారికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం నిర్వాహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కమిటీలను, అధికారులను, తన వ్యక్తిగత సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు. భోజన వ్యవస్థపై కూడా సమన్వయం అవసరమని సూచించారు.

ప్రతి అర్హత ఉన్న పేదవాడికి రేషన్ కార్డు, ప్రతి ఇంటికి సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటుంది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని కేఎల్ఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి.బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిటీ ఎన్నుకోలు..

బడంగ్‌పేట్, మహేశ్వరం. ఆగస్టు 4( భారత శక్తి బ్యూరో):

ఈరోజు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం ఘనంగా





నిర్వహించబడింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం ఇంచార్జ్ శ్రీ సంజై గణసి , మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ శ్రీ కీసర గోవర్ధన్ రెడ్డి , కో-కన్వీనర్ శ్రీ సోమేశ్వర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో పదవులు చేపట్టినవారు క్రింది విధంగా ఉన్నారు:

అధ్యక్షుడు:

నడికుడి యాదగిరి

ఉపాధ్యక్షులు:

1. రామిడి తుఫాన్ రెడ్డి
. 2. దడిగ శంకర్.
3. పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి
4. గూడెపు ఇంద్రసేన.
5. నిమ్మల శ్రీకాంత్ గౌడ్.
6. టేకుల భాస్కర్ రెడ్డి.
7. బొర్ర జగన్ రెడ్డి.

ప్రధాన కార్యదర్శులు:

1. పెద్దబావి సుదర్శన్ రెడ్డి.
2. పాల్ బాయి లక్ష్మణ్.
3. రామిడి శూరకర్ణ రెడ్డి.

కార్యదర్శులు:

1. గొల్ల లక్ష్మీనారాయణ.
2. గడ్డం వెంకటేష్.
3. నవారు శ్రీనివాస్ రెడ్డి
4. జగదీశ్వర్ రాజు గుప్తా.
5. మిర్జుల విజేందర్ బిట్టు.
6. వర్షవత్ తిరుపతినాయక్.
7. చేగురి పెరమేశ్.
8. కసోజు నయన చారి.

కోశాధికారి:

భీమిడి చంద్రపాల్ రెడ్డి.

ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షకరంగా భావిస్తూ, సభ్యులంతా భవిష్యత్తులో సమితి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో చెరుకూరి వారి భూ దందా...

కడప ఆగస్టు 4 (భారతి శక్తి ):

టిడిపికి చెందిన రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మన్ చెరుకూరి వీర చంద్రాయుడు భూ ఆక్రమణలు బయటపెట్టిన వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి...100 కోట్ల రూపాయలు విలువచేసే భూ అక్రమాలపై ఆధారాలతో సహా బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేత..చెరువులు, పంట కాలువలు ఆక్రమించి కోట్ల రూపాయల భూ ఆక్రమణ..ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలంటూ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ డిమాండ్...త్వరలో చెరుకూరి వారి మరో 500 ఎకరాల భూ ఆక్రమణల పై ఆధారాలతో సహా బయటపెడతా... వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి...

# కరీంనగర్ లో నాఖాబంది..





కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 4 (భారత శక్తి):ల

శాంతిభద్రతల పర్యవేక్షణ, పరిరక్షణలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరంలోని 20 ప్రధాన కూడళ్ళ వద్ద దాదాపు 150 మంది పోలీసులతో నాఖాబంది నిర్వహించి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 151 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రివెంటివ్ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించాం. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, నంబర్ ప్లేట్ లేని టాంపర్ చేసిన వాహనాలను, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం అని తెలిపారు. సీజ్ చేసిన వాహనాల వివరాలను ఆయన వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడినవి 53, నంబర్ ప్లేట్ సరిగా లేనివి టాంపర్ చేసినవి 80, సరైన ధ్రువపత్రాలు లేనివి: 11, నంబర్ ప్లేట్ లేనివి 7 వాహనాలు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ వాహనాలను సరైన ధ్రువపత్రాలతో, నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచించారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం
## గంగిపల్లి గ్రామంలో ఇంటింటికి బిజెపి సందేశ పత్రం..



కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 4 (భారత శక్తి):

గ్రామాలు సస్యశ్యామలం కావాలంటే బీజేపీతోనే సాధ్యం అవుతుందని బిజెపి జిల్లా నాయకులు, మాజీ నగర మేయర్ వై.సునీల్ రావు అన్నారు.సోమవారం మానకొండూర్ మండలంలోని గంగిపెల్లి గ్రామంలోని బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి- మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరిందని తెలియజేశారు. అనంతరం గంగివల్లిలోని పోలింగ్ బూత్ కమిటీలను పరిశీలించారు. గ్రామంలోని రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, బీజేవైఎం



మండల ప్రధాన కార్యదర్శి బండ రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు రధారపు సాగర్, బుర్ర సంపత్, ఆకుల మధు, రావుల వెంకట రాజం, ముల్కల శ్రీనివాస్, తిక్క దేవేందర్, నాయకులు : కనకం నాగయ్య, కాట మొగిలి, కాసిడి రాజు, పిట్టల అంజయ్య, మంత్రి జితేందర్, రాధారపు రాజకుమార్, ఎనగందుల సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ ఆర్ట్స్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి..

కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 4 (భారత శక్తి):

ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాలకు వెంటనే సొంత భవనం నిర్మించాలని కోరుతూ విద్యార్థుల సమస్యలపై సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఎఫ్ ఐ నగర కార్యదర్శి



అసంపల్లి వినయ్ సాగర్ అన్నారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో ఎస్ ఎఫ్ ఐ నగర కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు చదువుకుంటున్న కళాశాల అద్దె భవనంలో కొనసాగుతుందని తెలియజేశారు. గతంలో సువిశాల ప్రదేశంలో ప్రస్తుత మల్టీపర్పస్ పార్కు ప్రదేశంలో ఆర్ట్స్ కళాశాల ఉండేదనీ, దాన్ని కూల్చివేసి విద్యార్థులను చదువులకు దూరం చేశారని ఆరోపించారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానానికి పాల్పడింది, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తుని ఇరకాటంలో పెడుతూ కనీసం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థులకు చదువులకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుతుందని ఆరోపించారు. కరీంనగర్ పట్టణ కేంద్రంలో అటు సైన్స్ వింగ్, ఆర్ట్స్ కళాశాలలో సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్న ఏమాత్రం అధికారులు స్పందించడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి మంచి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ట్స్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యాలయాలు సొంత భవనాలలో ఉండే విధంగా ప్రభుత్వం పని చేయాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు బోగేష్, ఆకాష్,నగర సహాయ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్,బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ
## బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 4 :

సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు గ్రూప్స్ ఆర్ఆర్బీ ఎస్ఎస్సి మరియు బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఉచిత ఫౌండేషన్ కోర్సు ప్రోగ్రాం ఆగస్టు 25 నుండి 150 రోజులపాటు బీసీ స్టడీస్ సర్కిల్ సంగారెడ్డి నందు



నిర్వహిస్తున్నారని సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, తల్లిదండ్రుల వార్షికోదాయము గ్రామీణ ప్రాంతంలో లక్ష యాభై,పట్టణ ప్రాంతంలో రెండు లక్షల లోపు ఉన్నవారికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. డిగ్రీలో వచ్చిన అది అత్యధిక మార్కులు మరియు రోల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఎంపిక జరుగుతుందని కోచింగ్కు ఎంపికైన అభ్యర్థులు విధిగా 75% హాజరు శాతం కలిగిన వారికి నెలకు ?1000 చొప్పున ఐదు నెలలు స్టైఫండ్ ఇస్తున్నట్లు తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ ఈ బీసీ అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆగస్టు 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 08455 – 277 015, 9494390803, లేదా బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం వెలుగు ఆఫీస్ క్యాంపస్ బైపాస్ రోడ్ సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలో నేరుగా సంప్రదించగలరని తెలిపారు.

## బీసీ సమాజానికి వ్యాపార సముదాయం నిర్మించాల్సిందే..

సరూర్ నగర్, (భారత శక్తి) ఆగస్టు 4 :

బీసీ యువతకు ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గాలు కల్పించాలంటే, బీసీ కుటుంబాలకు ఉద్యోగ, వ్యాపార




అవకాశాలు అందాలంటే, బీసీల అభివృద్ధిపై నిజమైన ప్రేమ, బాధ్యత ఉన్నదంటే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేశారు. హుడా కాంప్లెక్స్లోని పాత కోర్టు స్థలాన్ని హెచ్ఎండిఏ నుండి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకొని,ఈ ప్రాంతంలో బీసీ కమ్యూనిటీలకు కమర్షియల్ కాంప్లెక్స్గా అభివృద్ధి చేయాలి. ఒక మంచి నిర్ణయం...బీసీ కుటుంబాల జీవితాలను మార్చగలదు.బీసీల కోసం నిజంగా పని చేయాలంటే %-% ఇదే మొదటి అడుగు కావాలని, పాత కోర్టు ప్రాంగణంలో పర్యటించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 04: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి





కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 142 అర్జీలను సమర్పించారు. ఫిర్యాదుదారుల నుండి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో దివ్యాంగుల ద్వారా తయారు చేయబడిన రాఖీల ప్రదర్శన..

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 04: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో భిక్నూర్ మండలంలోని పునరావాస కేంద్రం నందు గల దివ్యాంగుల ద్వారా తయారు చేయబడిన రాఖీల ప్రదర్శన జరిగింది. కలెక్టర్ అనుమతితో సిబ్బంది కలెక్టర్ ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వివిధ రకాల దివ్యంగులు తయారు చేసిన రాఖీలు ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించి డబ్బులు చెల్లించి మొదటి







రాఖీ కొనుగోలు చెసి దివ్యాంగులలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ దివ్యాంగులను ప్రోత్సాహించాలని కలెక్టర్ సలహాను అందించారు.

ఈ కార్యక్రమం కలెక్టరేట్ కి వచ్చిన పలువురిని ఆకర్షించింది

ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిఆర్ డిఎ పిడి సురేందర్ , ఎపిడి విజయలక్ష్మి, డీపీఎం హెచ్ డి శ్రీనివాస్, ఎపిఎమ్ సాయిలు, సీసీ హరిలాల్ , ఎన్ హెచ్ సి ప్రొఫెషనల్స్ డా. నవీన్ శ్రీరాముల , స్పీచ్ తెరపిస్ట్ రాధిక, స్పెషల్ ఎడ్యుకేటర్ రేణుక, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు ఇతరతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ కాలనీలో రూ.25 లక్షలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభం

సరూర్ నగర్, (భారత శక్తి) ఆగస్టు 4 :లింగోజిగూడ డివిజన్లోని లక్ష్మీనారాయణ కాలనీలో రూ. 25 లక్షల నిధులతో వేసిన నూతన సీసీ రోడ్డును ఈరోజు జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి



చేయడంలో వేల కోట్ల ం ా ా య ు ల ు ఖర్చువుతున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందడమే నా లక్ష్యం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పుడైనా నేరుగా నా దృష్టికి తీసుకొస్తే, వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ ముందుండటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అదే విధంగా, కాలనీలో హరితపరిశుభ్రతను మెరుగుపరచే దిశగా పచ్చదనం పెంపొందించేందుకు త్వరలోనే చెట్లు నాటించే కార్యక్రమాన్ని చేపడతానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

## కరీంనగర్ విభాగ్ ప్రబంధకారిణి సభ్యులకు కార్యశాల నిర్వహణ..

కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 4 (భారత శక్తి):

కరీంనగర్ విభాగ్ లోని శిశుమందిరాల కమిటీ సభ్యులకు కార్యశాల విజయవంతం గా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో విద్యాభారతి, సరస్వతీ విద్యాపీఠం సంస్థకు సంబంధించి కీలక పాత్రలు నిర్వహిస్తున్న ప్రముఖులు హాజరై, పాఠశాల ల నిర్వహణ కు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ప్రచార విభాగ్ ప్రభారి, దక్షిణ మధ్య క్షేత్రం ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి పాఠశాల అభివృద్ధికి, కార్యకర్తలుగా ఎదగడానికి మార్గదర్శనం చేశారు. తెలంగాణ ప్రాంత శైక్షణిక ప్రముఖ్ విద్యా విధానంపై ప్రబంధకారిణి చేయాల్సిన పనులను నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు తెలియజేశారు. కరీంనగర్ విభాగ అధ్యక్షులు ముక్కల సీతారాములు కార్యాలయ పనులు- ఆర్థికవిషయాల నిర్వహణ గురించి తెలిపారు.ఈ సమావేశంలో ప్రతి పాఠశాల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, విభాగ్ స్థాయి సభ్యులు విశేషంగా పాల్గొనడం గర్వకారణం. సమావేశం ద్వారా సమన్వయ భావన పెంపొందించడంతో పాటు, శిశు మందిరాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై చర్చ జరిగింది.కరీంనగర్ విభాగ్ కార్యదర్శి మెచినేని దేవేందర్ రావు, శైక్షనిక్ ప్రముఖ్ కాటం రవీందర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, తణుకు మహేష్, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుంద%శీ%, గట్టు రాం ప్రసాద్, అప్పిడి వకులాదేవి, ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన డి ఆర్ ఓ పద్మజ రాణి




సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) ఆగస్టు 4 :సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితా కుమారి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి మాట్లాడుతూ... తల్లి పాలు త్రాగడం వల్లన శిశువుల ఎదుగుదల బాగుంటుందని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బరువు తక్కువగా పుట్టిన శిశువులకు తల్లి పాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు , పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు . ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని, తల్లి పాల వారోత్సవాలు, ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ వారంలో తల్లి పాల ప్రాముఖ్యత, అందులో ఉన్న పోషక విలువలు, శిశువులకు తల్లి పాలు అందించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు . అదే విధంగా, పోషకాహార దినోత్సవం ద్వారా చిన్నారుల్లో పెరుగుదలకు అవసరమైన పోషకాహారం ప్రాధాన్యతనుఅవగాహన కార్యక్రమాలద్వారావివరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ,సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు .

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి. : కలెక్టర్ దివాకర




ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 (భారత శక్తి) : స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డు పక్కన తంగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, , కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే రాష్ట్ర స్థాయి అవార్డు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 (భారత శక్తి) : సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయి అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ప), తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన “సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం”లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు కు టి జి ఓ ఎస్ ములుగు జిల్లా సంఘం తరపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీజీ ఓఎస్ జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాయన పల్లె, అక్కింగుండ్ల ప్రభుత్వ భూమి రిజర్వ్ ఫారెస్ట్ కు వద్దు,పేదలకు పంపిణీ చేయండి.

### భూ కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమి పేదలకు ఇవ్వాలి.

### టిడిపి అధికారంలోకి వచ్చినా కబ్జాదారుల హవ్వనే నేడు నడుస్తోంది.

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్..





కడప (భారత శక్తి )ఆగస్టు 4 :2025 ఆగస్టు 4వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు, బద్వేలు స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశి నాయన మండలం వరికుంట్ల, నాయన పల్లె, ఆకుల నారాయణపల్లె, సావిశెట్టిపల్లె, అక్కింగుండ్ల, ఇటుకలపాడు, కేశనాయన పల్లె కొట్టాలు గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద రైతులు 750 మందికి సొంత భూములు లేవని తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా సాగు చేసుకుంటున్న భూమి నుండి గత ప్రభుత్వం అధికార పలుకుబడి కలిగిన కొద్దిమంది పెద్దలు, పేదలను తరిమేసి ఆక్రమించుకొని అవినీతి అధికారులతో రికార్డులలో ఎక్కించుకున్నారని వారి బాధితులందరూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నారు. వీరి ధర్నాకి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సంపూర్ణ మద్దతు తెలియజెసి మాట్లాడుతూ... గత రెండు వందల సంవత్సరాలుగా గ్రామాల చరిత్ర ఉందని, ఈ గ్రామాల నిరుపేదలు సొంత భూమి లేక, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, కరువులు వచ్చినప్పుడు వలసలు పోయి ఆరు నెలలు దూర ప్రాంతాలలో పనులు చేసుకుటూ జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరి గ్రామాల రెవెన్యూ ల్యాండ్ ను ఆయా గ్రామాల్లోని ధనిక ఆధిపత్య వర్గాలకు చెందిన భూ బకాసురులు, పక్క జిల్లాల లోని రాజకీయ పలుకుబడి జరిగిన వాళ్లు, తెలంగాణ రాష్ట్రాల వాళ్లు వచ్చి అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని 3,500 ఎకరాల భూముల్లో ఒక్కొక్కరు 50 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాల వరకు రికార్డు ట్యాంపరింగ్ చేసి ఫామ్ హౌస్లు నిర్మించుకొని, చట్ట విరుద్ధంగా అనుభవించుకుంటున్నారని ఆరోపించారు. అడవి జంతువులను పట్టుకొని డిన్నర్లు చేసుకుంటున్నట్లు పలుమార్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలుగా రాసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ భూమిలో కొంత భాగం టిడిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందని అది చేసినప్పుడే సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వానికి వస్తుందని హితవు పలికారు. స్థానిక భూమిలేని పేద ప్రజలందరికీ పంచుతామని ప్రతిపక్షంలోని నాటి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ప్రజలు నమ్మి టిడిపికి ఓట్లు వేసి, వేపించారని, ఇప్పుడు ఆ భూములను రిజర్వ్ ఫారెస్టుకు అప్పగిస్తామనడం అన్యాయమని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పేదలకు భూమి ఇస్తామని గతంలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. స్థానిక భూమి లేని నిరుపేదలకే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం రావడానికి పోరాడిన ప్రజలకు మేలు చేయకుండా, స్థానిక అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ దాటవేయటం, టిడిపి పెద్ద నాయకులు చూసి చూడనట్టు తల తిప్పుకోవడం, పౌర ప్రజా సమాజం వ్యతిరేకత గతంలో వైసీపీ ఎదుర్కొన్నట్లే, భవిష్యత్తులో టిడిపి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. గత 12 సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్లో ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు, గ్రామీణ ధనిక ఆధిపత్య వర్గాల చేతుల్లోకి పోకముందే పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... అక్రమంగా అనర్హులైన భూకబ్జాదారులు పేదలు దున్నుకుంటున్న, భూములను లాక్కుంటున్నారని, గత ప్రభుత్వంలో తిరగబడిన దళితులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని, ప్రభుత్వం మారితే మాకు న్యాయం జరుగుతుంది, మేము దున్నుతున్న భూములు మాకే వస్తాయి అని ఆశపడ్డ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లకుండా వారికి భూములు పంపిణీ చేయాలని, అరికట్టాలని, కబ్జాదారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ భూములు రిజర్వ్ ఫారెస్టుకు ఇవ్వకూడదని, అలా ఇస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన మండలం కార్యదర్శి ఎం.పోలయ్య, వరికుంట్ల బాబు, సుబ్బారావు, నాయన పల్లె లక్ష్మయ్య, కే.ఎన్.కొట్టాల కిరణ్, నాయన పల్లె లక్ష్మయ్య, ఆకుల నారాయణ పల్లె పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, 200 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష: డిఆర్ఓ పద్మజరాణి.

సంగారెడ్డి ఆగస్టు 4 (భారత శక్తి):స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పద్మజ రాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందస్తు సన్నాహక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, మెడికల్ టీమ్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, బహిరంగ మైదాన ఏర్పాట్లు తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, విద్య, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లుగా తల్లిదండ్రులకు దూరమైన బాలుడు %-% శిరీషా రిహబిలిటేషన్ సంస్థ సహాయంతో కుటుంబానికి అందజేత



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 4:ఎనిమిదేళ్ల క్రితం తల్లిదండ్రుల నుంచి తప్పిపోయిన శ్రీకాంత్ అనే బాలుడు, శిరీషా రిహాబిలిటేషన్ సంస్థ వారు చేసిన కృషితో, మళ్లీ తన కుటుంబాన్ని కలిసిన ఘటన విజయవాడ నగరంలో వెలుగులోకి వచ్చింది.ఆదోని నగరంలో రోజు కూలీలు గా పనిచేసే వడ్డే శివశంకర్ లక్ష్మి దంపతుల కొడుకు శ్రీకాంత్ 2018లో తన స్వగ్రామమైన కర్నూల్ జిల్లా ఆదోనిలో తప్పిపోయాడు. ఆ సమయంలో వయస్సు కేవలం 8 ఏళ్లు. విజయవాడకు రైలు ద్వారా చేరుకున్న అతన్ని మొదట చైల్డ్ కేర్ అధికారులకు అప్పగించారు. వారి నుంచి విజయవాడ కలెక్టర్ విజయవాడ/ఉయ్యూరులోని శిరీషా రిహాబిలిటేషన్ సంస్థకు అప్పగించారు.అప్పటికే టిబీతో బాధపడుతున్న అతడిని శిరీషా సంస్థ సిబ్బంది గుంటూరు టిబీ ఆసుపత్రిలో చేర్పించి మూడు నెలలపాటు చికిత్స అందించారు. చికిత్స అనంతరం శ్రీకాంత్ ఆరోగ్యంగా మారి, తన జీవితం పునఃప్రారంభించాడు. బాలుడి ఆధార్ కార్డ్ సహాయంతో తల్లిదండ్రుల వివరాలను సేకరించిన రిహాబిలిటేషన్ సంస్థ వారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. 8 సంవత్సరాల తర్వాత తప్పిపోయిన బిడ్డను కలిసినందుకు తల్లిదండ్రులు ఆనందంతో సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శిరీషా రిహాబిలిటేషన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ %-% బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు. ఇది సేవా మార్గంలో వారికి మరింత ప్రేరణ కలిగిస్తోందని పేర్కొన్నారు.

## అట్టహాసంగా నేచర్ 369 బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభం..



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు4:గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ సమీపంలోని చాపల మార్కెట్ చౌరస్తాలో సోమవారం నూతనంగా నిర్వాహకులు ఐలాపురం వేణుచారి,కీర్తన దంపతులు ఏర్పాటు చేసిన నేచర్ 369 బిర్యానీ సెంటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీమాన్ మాట్లాడుతూ నగర ప్రజలకు రుచి,శుచికరమైన నాణ్యమైన భోజనాలను కస్టమర్లకు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ నిర్వాహకులు ఐలాపురం వేణుచారి కీర్తన దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నేచర్ 369 బిర్యానీ సెంటర్ నిర్వాహకులు ఐలాపురం వేణు చారి మాట్లాడుతూ మా బిర్యానీ సెంటర్లో సహజ సిద్ధమైన వంట పదార్థాలతో పాటు ఎలాంటి హానికరమైన రసాయనాలు వాడకుండా బిర్యానినీ తయారు చేయడం తమ ప్రత్యేకతని అన్నారు.ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా రుచి కరమైన బిర్యానినీ అందిస్తామని తెలిపారు. రెస్టారెంట్ ప్రారంభం సందర్భంగా ప్రజలకు వినియోగదారులు ఒక బిర్యాని కొనుగోలు చేస్తే మరొక బిర్యానీ ఉచితంగా ఇవ్వడానికి ఈ నెల 30 తేదీ వరకు ఆఫర్లకు అవకాశమిచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,చెన్నం మధు,బొంగు అశోక్ కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ మిర్యాల్ కార్ దేవేందర్,5 వ డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తికొండ

సురేందర్,వేమునూరు రాజలింగం,ఐలాపురం నితిన్,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్‌చెరు ఆగస్టు 4(భారత శక్తి):నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కుమ్మరి బస్వరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో



చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, పాండు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ప్రారంభమైన జాతీయ ఐక్యతా సదస్సు..





పటాన్‌చెరు ఆగస్టు 4 (భారత శక్తి):ముఖ్య అతిథిగా రెండు



రోజుల జాతీయ చర్చగోష్ఠిని ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని రాజకీయ శాస్త్ర (పొలిటికల్ సైన్స్) విభాగం 'సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు: చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో దీనిని నిర్వహిస్తోంది.

ఈ జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం దీనిని లాంఛనంగా ప్రారంభించారు. తన ప్రారంభోపన్యాసంలో, రైతులను ఏకం చేయడంలో, భారతదేశ వ్యవసాయ ఉద్యమాన్ని రూపొందించడంలో సర్దార్ పటేల్ పోషించిన కీలక పాత్రను వర్మ ప్రముఖంగా ప్రస్తావించారు. వ్యవసాయ రంగంలో ప్రస్తుత సవాళ్లను పరిష్కరించడంలో ఐక్యత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో గుజరాత్ ప్రభుత్వ %×చీణజుఋ-జ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ జోషి, ఐఏఎస్, సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె.శ్యామ్ ప్రసాద్, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్ లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్ కుమార్ ఆర్.పటేల్, తెలంగాణలోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్‌బీ ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, యుజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి తదితరులున్నారు. సర్దార్ పటేల్ రైతుల పట్ల దృక్పథం, భారతదేశ గ్రామీణ, వ్యవసాయ పరివర్తనకు దాని ఔచిత్యాన్ని చర్చించడానికి విద్యావేత్తలు, సామాజికవేత్తలు, పరిశోధకులకు ఈ సెమినార్ ఒక వేదికను అందిస్తోంది.

# అవమానించారు.. పరీక్షలు పెట్టారు.. కెరీర్‌పై అజిత్ ఎమోషనల్ నోట్



ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు అజిత్ కుమార్ ( కోట్ల మందికి అభిమాన హీరోగా మారి అంతర్జాతీయస్థాయిలో ఫ్యాన్స్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన ఇండస్ట్రీకి వచ్చి 33 ఏళ్లు అయిన సందర్భంగా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన జర్నీ సులభంగా సాగలేదని ఎన్నో ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొంటూ సుదీర్ఘ నోట్ విడుదల చేశారు. అభిమానులకు రుణపడి ఉంటానన్నారు.

"సినిమా అనే కష్టమైన ఇండస్ట్రీలో నేను 33 ఏళ్లు పూర్తిచేసుకున్నాను. ఈసందర్భంగా మీతో ఎన్నో విషయాలు పంచుకోవాలనుంది. గడిచిన ప్రతి సంవత్సరం కూడా నాకో మైలురాయితో సమానం. అందుకే మరిన్ని మైలురాళ్ల కోసం ఎదురుచూస్తున్నాను. మీరంతా చూపించే ప్రేమకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా అర్థం కావడంలేదు. ఇన్నేళ్ల నా ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు. నేను సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రాలేదు. బయటి వ్యక్తిగా వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. జీవితంలో ఎన్నో మానసిక ఒత్తిడిలు, ఎదురుదెబ్బలు, వైఫల్యాలు నిరంతరం పరీక్షించాయి. కానీ, నేను ఎప్పుడూ ఆగిపోలేదు. వాటిని ఎదుర్కొంటూనే ముందుకుసాగాను. అన్నిటినీ భరించి పడిలేచిన కెరటంలా మరింత ఉత్సాహంతో పనిని పూర్తి చేస్తున్నాను. పట్టుదలే నేను నమ్ముకున్న మార్గం అదే నా బలం"

"సినిమాల్లో ఎన్నోసార్లు ఊహించలేనన్ని పరాజయాలు చూశాను. ఇక ముందుకుసాగలేనని అనుకున్న ప్రతిసారీ మీ ప్రేమే నన్ను ప్రోత్సహించింది. నా దగ్గర ఏమీ లేనప్పుడు, వరుస వైఫల్యాలు ఎదురైనప్పుడు కూడా మీరంతా నా వెంటే ఉన్నారు. ఇలాంటి విశ్వాసం చాలా అరుదు. ఇలాంటి గొప్ప అభిమానులు దొరకడం నా అదృష్టం. ఇక మోటారు రేసింగ్‌లోనూ ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. శారీరకంగా కూడా ఎన్నో గాయాలయ్యాయి. అక్కడ కూడా నన్ను ఎదగనీయకుండా ఆపేందుకు ఎంతోమంది ప్రయత్నించారు. అవమానించారు, పరీక్షలు పెట్టారు. కానీ నేను పతకాలు సాధించే స్థాయికి ఎదిగాను. ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యమేనని నిరూపించాను"

"నా భార్య షాలిని లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఆమె ఎప్పుడూ నా వెంటే నిలిచింది. అభిమానుల ప్రేమ గురించి మాటల్లో వర్ణించలేను. మీ ప్రేమను నేను ఎప్పుడూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించలేదు. అందరిలా ఎక్కువ సినిమాలు తీయకపోవచ్చు.. ఎప్పుడూ మీతో మాట్లాడుతూ ఉండకపోవచ్చు.. కానీ మీ ప్రేమను ప్రతిక్షణం ఆస్వాదిస్తూనే ఉంటాను. 33 ఏళ్లుగా మీరు నన్ను, నాలోని లోపాలను అన్నింటినీ అంగీకరించారు. మీతో ఎప్పటికీ నిజాయితీగా ఉండడానికి ప్రయత్నిస్తాను. మోటారు రేసింగ్‌లోనూ మనదేశం గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నాను" అని రానుకొచ్చారు. ఈసందర్భంగా అభిమానులతో పాటు విమర్శకులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శలు తనలో తపనను పెంచాయని అన్నారు.

# ప్రభాస్ వంట మనిషిని తీసుకెళ్లిపోతా: నవ్వులు పంచిన శ్రుతిహాసన్

'కూలీ' మూవీలో ప్రీతి పాత్రను ఇచ్చినందుకు దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌కు ధన్యవాదాలని నటి శ్రుతిహాసన్ అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నాగార్జున, సత్యరాజ్ తదితరులు కీలక పాత్ర పోషించారు. ఈ మూవీ ప్రీ-రిలీజ్ వేడుక




హైదరాబాద్‌లో జరిగింది. ఇలాంటి పెద్ద సినిమాలో భాగస్వామ్యం కావడం ఎంతో స్పెషల్ అని శ్రుతి అన్నారు. రజనీకాంత్‌తో నటించే అవకాశం తనకు వస్తుందని ఊహించలేదన్నారు. 'మీరు తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్నారు కాబట్టి.. మీరు నటించిన హీరోల్లో ఎవరి దగ్గరి నుంచి ఏది దొంగిలిస్తారు' అని యాంకర్ సుమ అడగ్గా, పవన్‌కల్యాణ్ ఛరిష్మా.. నాగార్జున ఎనర్జీ దొంగిలిస్తానని చెప్పారు. ఇంకా ఏ హీరోల నుంచి ఏమేమి తీసుకుంటారో శ్రుతిహాసన్ ఇలా చెప్పారు.

# అంతకుమించి నేను ఆశించేదేం లేదు: జాతీయ అవార్డు దక్కకపోవడంపై పృథ్వీరాజ్

విభిన్న పాత్రలను ఎంపిక చేసుకోవడంతోపాటు సహజ నటనకు కేరాఫ్‌గా నిలిచే వారిలో పృథ్వీరాజ్ సుకుమారన్‌ఒకరు. 'ఆడుజీవితం')లోని నటనకుగానూ ఆయనకు జాతీయ అవార్డు వస్తుందని అభిమానులతో పాటు సగటు ప్రేక్షకుడు ఆశించారు. కానీ, ఇటీవల




వెలువడిన 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో (పృథ్వీరాజ్‌కు చోటు దక్కలేదు. నేషనల్ అవార్డు దక్కకపోవడంపై ఓ ఇంటర్వ్యూలో ప్రశ్న ఎదురవగా ఆయన స్పందించారు.

"'ఆడుజీవితం' సినిమా విజయవంతమవ్వాలని కోరుకున్నా. ప్రేక్షకులకు నా పెర్ఫామెన్స్ నచ్చాలని ఆశించా. ముఖ్యంగా నజీబ్ మహమ్మద్ గురించి ప్రపంచానికి తెలియాలన్న ఉద్దేశంతో పని చేశా. ఇలా నేను అనుకున్నవి జరిగాయి. అంతకుమించి ఆ సినిమా విషయంలో నేను ఆశించేదేం లేదు. ఒకవేళ అవార్డు వచ్చి ఉంటే హ్యాపీ. జాతీయ అవార్డుకు ఎంపికైన వారందరికీ నా శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

పృథ్వీరాజ్‌కు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. పృథ్వీరాజ్ నటనలో సహజత్వం లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో అవార్డు దక్కలేదని తెలిపారు.

90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవితాధారంగా 'ఆడు జీవితం' (ది గోట్‌లైఫ్) సినిమాని బ్లెస్సీ తెరకెక్కించారు. నజీబ్ పాత్ర కోసం పృథ్వీరాజ్ 31 కిలోల బరువు తగ్గారంటేనే.. ఆయన ఎంత కష్టపడ్డారో అర్థం చేసుకోవచ్చు. బాక్సాఫీసు వద్ద విజయం అందుకున్న ఈ సినిమా పలు అవార్డులు దక్కించుకుంది. జాతీయ అవార్డుల్లో ఉత్తమ నటులుగా షారుక్‌ఖాన్ (జవాన్), విక్రాంత్ మాస్సే (12%ష్ట్ర% ఫెయిల్) నిలిచిన సంగతి తెలిసిందే.

నేషనల్ అవార్డు జ్యూరీపై ఊర్వశి అసహనం

'ఉళ్లోళుక్కు' చిత్రానికిగానూ ఉత్తమ సహాయ నటి అవార్డుకు ఎంపికైన ఊర్వశి జ్యూరీపై అసహనం వ్యక్తం చేశారు. 'అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినప్పుడు ఉత్తమ నటిగా పరిగణించకుండా ఉత్తమ సహాయ నటిగా ఎలా పరిగణిస్తారు? ఓ వయసు దాటితే సహాయ నటేనా?' అని ప్రశ్నించారు.

# నా తలపై జుట్టు కూడా ఊడిపోయింది.. నాగార్జున ఇంకా అలాగే ఉన్నారు: రజనీ

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న () ఈ సినిమా విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు.

"తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం"

""ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. ఎప్పుడూ మంచివాడిగానే చేయాలా? అని ఆయన సైమన్ పాత్రకు ఒప్పుకొని ఉంటారు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట



విషయాలు తలలోకి ఎక్కించుకోవద్ద'ని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టుకుంటుంది" అని రజనీకాంత్ మాట్లాడారు.

# రూ.పది కోట్ల మార్క్ దాటిన 'ధడక్ 2'

సిద్ధార్థ్ చతుర్వేది, త్రిప్తి డిమ్రీ ప్రధాన పాత్రలు పోషించిన బాలీవుడ్ మూవీ 'ధడక్ 2' 2) శుక్రవారం థియేటర్లలో రిలీజైంది. ఈ సినిమాకు షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహించారు. ఇది తమిళ చిత్రం.. 'పరియేరుమ్ పెరుమాల్'కు రీమేక్. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.10 కోట్ల కలెక్షన్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం రూ.11.50 కోట్ల వసూళ్లను రాబట్టింది.



ఇప్పటికే సూపర్‌హిట్‌గా నిలిచిన 'సైయారా', 'మహావతార్ నరసింహ', 'సన్ ఆఫ్ సర్దార్ 2' నుంచి ఎదురవుతున్న గట్టి పోటీని తట్టుకొని 'ధడక్-2' ఈ కలెక్షన్లను రాబట్టడం గమనార్హం. 'ధడక్ 2' ఓ ప్రేమకథా చిత్రం. లా స్టూడెంట్ తన క్లాస్‌మేట్‌తో ప్రేమలో పడతాడు. వారి కులాలు వేరు కావడంతో ఆ అమ్మాయి కుటుంబం తరఫు నుంచి వీరికి ఇబ్బందులు ఎదురవుతాయి. వారు వాటిని అధిగమించారా? వారి ప్రేమ గెలిచిందా? అనేదే కథాంశం.

హీరోయిన్ త్రిప్తి డిమ్రీ ఈ సినిమా గురించి ఓ వార్తాసంస్థతో మాట్లాడారు. 'మా సినిమా ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటుంది. ఈ చిత్రం వినోదాత్మకంగా ఉంటుంది. అదే సమయంలో మంచి సందేశాన్ని కూడా ఇస్తుంది' అని ఆమె అన్నారు.

## మీరు భయపడ్డారా

# అంతే సంగతులు..



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగష్టు 04 ( భారత శక్తి ) : ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలను లక్షంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పేర్లతో ఏమార్చి ప్రజలను దోచుకుంటున్నారు. బ్యాంకులు, క్రెడిట్



కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినబడుతోంది.

సైబర్ నేరాలు ఎన్ని రకాలుగా జరుగుతున్నాయి.. వాటి నుంచి తప్పించుకోవడానికి ఏం చేయాలనే దానిపై ప్రభుత్వం, నిపుణులు పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల్లో ఎక్కువగా 10 రకాల మోసాలు జరుగుతున్నట్టు గుర్తించారు. అవేంటో ఫోరం ఫర్ యా%శీ%టీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ మీకు అందిస్తోంది..

మొబైల్ నెంబర్ కనుక్కుని మోసం చేస్తారు :

మీ మొబైల్ నంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వాడుతున్నట్టు టెలికం రెగ్యులెటరీ అథారిటీ నుంచి ఫోన్ వస్తుంది. మీ ఫోన్ సేవలు నిలిపివేయకూడదంటే అధికారితో మాట్లాడాలంటూ సైబర్ నేరగాళ్లు భయపెడతారు. సైబర్ క్రైమ్ సెల్ పోలీసు అధికారిగా మిమ్మల్ని భయపెట్టి ఏమార్చాలని చూస్తాడు. ఇక్కడ మనం తెలుసుకోవాల్సింది ఏటంటే ట్రాయ్.. ఫోన్ సేవలు నిలిపివేయదు. టెలికం కంపెనీలు మాత్రమే ఆ పని చేస్తాయి.

పార్సిల్స్ పేరుతో పెద్ద స్కాం :

నిషేధిత వస్తువులతో కూడిన పార్శిల్ కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారని, ఈ కేసు నుంచి బయట పడాలంటే డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తూ ఫోన? చేస్తారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వెంటనే డిస్‌కనెక్ట్ చేసి పోలీసులను సంప్రదించాలి. బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిన నంబరును పోలీసులకు ఇవ్వాలి.

కొత్తగా ఇప్పుడు డిజిటల్ అరెస్ట్ అంటూ మోసం :

మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని ఎక్కడికి వెళ్లినా తమ నిఘాలోనే ఉండాలని స్కామర్లు బెదిరిస్తారు. పోలీసులు, సీబీఐ అధికారుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు గుంజాలని చూస్తారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి మోసాలు ఎక్కువయ్యాయి. వాస్తవం ఏమిటంటే పోలీసులు డిజిటల్ అరెస్టులు లేదా ఆన్‌లైన్ విచారణలు ఎప్పుడు కూడా చేయరు.. ఇది గుర్తుంచుకోండి..

హాస్టల్ లో ఉంటూ చదువుకునే తల్లిదండ్రులను టార్గెట్ చేయడం :

కాలేజీ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న మీ అబ్బాయి లేదా అమ్మాయి డ్రగ్స్ కేసులో అరెస్టయ్యారని మీకు ఫోన్ కాల్ వస్తే ఖచ్చితంగా అనుమానించండి.. ఎందుకంటే సైబర్ స్కామర్లు ఇలాంటి ట్రిక్స్‌తో చాలా మందిని బురిడీ కొట్టించారు. కుటుంబ సభ్యులు, దగ్గర బంధువులు చిక్కుల్లో పడ్డారనగానే ఎవరికైనా కంగారు పుడుతుంది. ఈ భయాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇలాంటి సందర్భాల్లో కంగారు పడకుండా స్థిమితంగా ఆలోచించాలి. ఆపదలో చిక్కుకున్నారని చెబుతున్నవారితో నేరుగా మాట్లాడటానికి ప్రయత్నించండి. సులువుగా వారి వివరాలు మీకు తెలిసిపోతాయి..




స్టాక్ మార్కెట్ పేరుతో నిలువునా ముంచేస్తారు :

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన వెంటనే ఎక్కువ లాభాలు వస్తాయని సోషల్ మీడియాలో ఎక్కువుగా ప్రకటనలు వస్తున్నాయి. ఇలాంటి ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అధిక రాబడి ఆశ చూపి స్కామర్లు జనాన్ని కొల్లగొడుతున్నారు. స్వల్పకాలంలోనే అత్యధిక రాబడి వస్తుందని ఆశ పడితే అసలుకే మోసం రావొచ్చు. కాబట్టి ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరం..

తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బుల సంపాదన అంటూ మోసం :

చిన్నచిన్న పనులకు ఎక్కువ డబ్బులు ఇచ్చి ముగ్గులోకి లాగుతున్నారు సైబర్ మోసగాళ్లు. ఉదాహరణకు యూట్యూబ్ వీడియోలు, సోషల్ మీడియా పోస్టులకు లైకులు కొడితే డబ్బులు ఇస్తామని ఆఫర్ చేస్తారు. చెప్పినట్టుగానే డబ్బులు ఇచ్చేస్తారు. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. తమతో పాటు పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపించి.. భారీ మొత్తంలో డబ్బులు కొట్టేస్తున్నారు. ఈజీ మనీ పథకాలు స్కామ్‌లని గుర్తిస్తే సైబర్ చోరుల బారిన పడకుండా మీరు తప్పించుకోగలుగుతారు..




క్రెడిట్ కార్డుల పేరుచెప్పి దోచేస్తారు :

మీరు వాడుతున్న క్రెడిట్ కార్డ్‌తో భారీ లావాదేవి జరిగిందని, దీన్ని నిర్ధారించుకోవడానికి ఫోన్ చేసినట్టు మీకు ఫోన్ వస్తే కాస్త ఆలోచించండి. సాయం చేస్తానని చెప్పి మీకు ఫోన్ చేసిన వ్యక్తి.. మీ కాల్ ని మరొకరికి కాల్ ఫార్వార్డ్ చేస్తాడు. మిమ్మల్ని నమ్మించిన తర్వాత సీవీవీ, ఓటీపీ అడిగి ముంచేస్తారు. మీ పేరుతో క్రెడిట్ కార్డు ఉన్నయిట్టయితే, దాంతో చేసే లావాదేవీలకు సంబంధించిన సమాచారం ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ఒకవేళ ఏదైనా అనుమానం కలిగితే బ్యాంకును సంప్రదించాలి. అంతేకానీ అపరిచితులకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకండి.

డబ్బులు జమ అయ్యాయని ఫేక్ మెసేజీల ద్వారా వల వేస్తారు :

కొంత నగదు బ్యాంకు ఖాతాలో పడినట్టు స్కామర్లు మీ ఫోన్‌కు ఫేక్ మేసేజ్ పంపిస్తారు. తర్వాత మీకు ఫోన్ చేసి.. పొరపాటున నగదు బదిలీ అయిందని, తన డబ్బు తిరిగిచ్చేయాలని మస్కా కొడతారు. నిజంగా ఆ మేసేజ్ బ్యాంకు నుంచి వచ్చింది కాదు. నగదు బదిలీ కూడా అబద్ధం. ఎవరైనా ఇలాంటి ఫోన్ కాల్ చేస్తే బ్యాంక్ అకౌంట్ చెక్ చేసుకోండి. నిజంగా నగదు బదిలీ జరిగిందా, లేదా అనేది నిర్ధారించుకోండి. తరంవాత బ్యాంకు అధికారులను, పోలీసులను సంప్రదించండి..

కేవైసీ పేరు చెప్పి మోసం చేయడం మరో టెక్నిక్ కేవైసీ గడువు ముగిసిందని, అప్‌డేట్ చేసుకోవడానికి ఈ లింకుపై క్లిక్ చేయండి అంటూ.. ఎస్ఎంఎస్, కాల్, ఈ-మెయిల్ ఏవైనా వస్తే జాగ్రత్త పడండి. పొరపాటున ఈ లింకులు క్లిక్ చేస్తే మీరు స్కామర్ల బారిన పడినట్టే. ఈ లింకులు స్కామర్ల డివైజ్‌లకు కనెక్ట్ అయింవుంటాయి. కాబట్టి వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే అవకాశం ఉంటుంది. బ్యాంకులు లింకుల ద్వారా కేవైసీ అప్‌డేట్ చేసుకోమని చెప్పవు. నేరుగా వచ్చి మాత్రమే కేవైసీ వివరాలు ఇమ్మని అడుగుతాయి గుర్తుంచుకోండి..

ట్యాక్స్ పే చేసే వారిని పకడ్బందీగా పట్టుకుంటారు :

ట్యాక్స్‌పేయర్లను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరస్తులు మోసాలకు పాల్పడుతున్నారు. ట్యాక్స్ రిఫండ్ కోసం ఎదురు చూస్తున్నావారికి ఫోన్ చేసి తమను తాము అధికారులుగా పరిచయం చేసుకుంటారు. ట్యాక్స్ రిఫండ్ చేయడానికి బ్యాంకు ఖాతా వివరాలు వెల్లడించాలని కోరతారు. డిటైల్స్ చెప్పగానే మీ బ్యాంకు అకౌంట్‌లోని సొమ్మును స్వాహా చేసేస్తారు. ట్యాక్స్‌పేయర్ల బ్యాంకు ఖాతాల వివరాలు పన్నుల శాఖ వద్ద ఉంటాయి. కాబట్టి వారికే నేరుగా ఎస్ఎంఎస్, ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిస్తాయి. కాబట్టి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మాటలను అసలు నమ్మకండి.

కొన్ని జాగ్రత్తలు తీసుకోండి :

మీరు దేనికైనా స్పందించే ముందు సమాచారాన్ని ఖచ్చితంగా ధృవీకరించుకోండి.. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకండి..

మీ నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోండి.. అనుమానాస్పద కాల్‌లు/నంబర్‌లపై ఎప్పటికప్పుడు పోలీసులకు రిపోర్ట్ చేయండి.. ఇక ఈజీ మనీ కోసం ఆశపడి అధిక రాబడి పథకాల పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తగా ఉండండి.. మీ కేవైసీని వ్యక్తిగతంగా అప్‌డేట్ చేయండి.. అలాగే మీవ్యక్తిగత వివరాలు అదేవిధంగా మీ బ్యాంక్ వివరాలు మీకు తెలియని వారితో అసలు పంచుకోకండి..

మీకు ఏదైనా అనుమానం వచ్చినా.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న వెంటనే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ 1800-11-4000 నెంబర్ కు సమాచారం అందించండి.. అంతే కాకుండా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ %ఎ-ఎవతీఎతీఆఎవ.ర్రశీజ.ఱఅ% లో వివరాలు పంపించండి.. మరీ ముఖ్యంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం మర్చిపోకండి.. sancharsaathi.gov.in/sfc/Home/sfc-complaint.jsp ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి

జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం చేయడానికి " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " నడుం కట్టింది.. మాతో చేతులు కలపండి అమాయకుల జీవితాలను కాపాడే పోరాటంలో భాగస్వాములు అవ్వండి..

## అసెంబ్లీకి కాళేశ్వరం

# కమిషన్ నివేదిక: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక (%ఖుశ్రీవంప్ర్శఖుతీఖువ ఎశీఎఎఱం-ంఱశీఅ తీవజూశీతీ%)కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (%జవీ =వఖుఅ్ష్ర =వఎఎవ%) వెల్లడించారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు.

ఈ నివేదిక ప్రభుత్వం ఇచ్చింది కాదు: డిప్యూటీ సీఎం భట్టి

జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు.

# శిబూసోరెన్ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

మూడు సార్లు సీఎం

శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార?ండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు.

ఆయన జీవితం..శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార?ండ్ ముక్తి మోర్చా స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.

# నిజాయితీని నిర్బంధిస్తున్న డిప్యూటీ కమిషనర్...



- తన మాట విననందుకు ఒక బిల్ కలెక్టర్ కు నరకం చూపిస్తున్న వైనం..
- ఈవిడతో చేతులు కలిపిన ఏఎంసీ,టాక్స్ ఇన్స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్..
- జీహెచ్ఎంసి సర్కిల్ 5 లో వెలుగు చూసిన దారుణం..
- అధికారుల వేధింపులకు బలైపోతున్న బిల్ కలెక్టర్ శ్రీశైలం..
- 2 సంవత్సరాల్లో నాలుగు సార్లు డాకెట్స్ మారుస్తూ హింసకు గురిచేస్తున్నారు..
- తన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిందని వాపోతున్న బిల్ కలెక్టర్..
- తనకు వాలెంటరీ రిటైర్మెంట్ ఇప్పించాలని వేడుకోలు..
- ఈ మేరకు జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ. కర్ణన్‌కు వినతిపత్రం..
- సక్రమంగా పనిచేస్తున్నందుకు ఒక ఉద్యోగికి దక్కిన ఫలితం...
- సూత్రదారి...పాత్రదారి కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్..

ఎల్బీనగర్ ఆగస్ట్ 4 (భారత శక్తి): ఈ కాలంలో నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉండటం ఎంతో అరుదు. అలాంటి వారు అక్కడక్కడ కనిపిస్తుంటారు. వారిని చూసినప్పుడల్లా సిస్టం మీద కొంతైనా గౌరవం పెరుగుతుంది. జీహెచ్ఎంసి అనేది ఎంతో ప్రతిష్టాత్మకమైన వ్యవస్థ. కానీ ఇక్కడే అవినీతి విచ్చలవిడిగా జరుగుతుంది. అయితే గంజాయి వనంలో తులసి మొక్కలాగా ఒక ఉద్యోగి సర్కిల్ నెంబర్ 5 లో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అవినీతి సంపాదనకు ఈయన ఎంతో దూరం.కానీ అలాంటి వ్యక్తికి ఉన్నతాధికారుల నుండి వేధింపులు ఎదురవుతున్నాయి. జిహెచ్ఎంసి సర్కిల్ నెంబర్ 5లో వెలుగు చూసిన ఘటన వివరాలు ఇప్పుడు చూద్దాం.జీహెచ్ఎంసి సర్కిల్ నెంబర్ 5 లో వి. శ్రీశైలం అనే వ్యక్తి బిల్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఏనాడూ ఈయన అవినీతి మార్గాలను ఎంచుకోలేదు.తన డ్యూటీని దైవంగా భావిస్తూ వచ్చారు. అదే ఆయనకు శాపంగా మారింది.ఆయన తన విధులు సక్రమంగా నిర్వహించటానికి డిప్యూటీ కమిషనర్ ఏ. సుజాత శ్రీధర్, ఏఎంసీ పీ.శ్రీనివాస్, ట్యాక్స్ ఇన్స్పెక్టర్ టి.ఆనంద్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్ లు కలిసి విధులకు ఆటంకాలు కల్పిస్తున్నారు. వారి అవినీతిని సదరు శ్రీశైలం ప్రశ్నించినందుకు రెండు సంవత్సరాల్లో నాలుగు డాకెట్లు అప్పగించారు. ప్రస్తుతం ఆయన 321 డాకెట్ కు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఎలాంటి తప్పు చేయలేదు. కేవలం వారు చేస్తున్న అవినీతిని ఎత్తి చూపినందుకు నరకయాతన పడుతున్నాడు.ఈ క్రమంలో ఆయన బీపీ బారిన పడ్డారు. తనకు ఆరోగ్యం సహకరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అధికారులు నెల నెలా హాస్టళ్లు, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్లు, ప్రైవేట్ కార్యాలయాలు, కమర్షియల్ కాంప్లెక్సులు తదితరుల దగ్గర నెల నెలా మామూళ్లు తీసుకుంటూ అతడిని తనిఖీకి వెళ్లవద్దని బెదిరిస్తున్నారు. అలాగే టాక్స్ కూడా వసూలు చేయడం లేదు. ఒక బాధ్యత కలిగిన బిల్ కలెక్టర్ గా సదరు శ్రీశైలం వెళ్లి ఎవరినీ ట్యాక్సులు అడగవద్దని కట్టడి చేస్తున్నారు.అదే కాకుండా ఆయనకు లైసెన్స్ నోటీసు బుక్కు కూడా ఇవ్వకుండా సతాయిస్తున్నారు.గతంలో ఆయన 325, 326 లో వర్క్ చేసినప్పుడు 213 బుక్కు తనకు ఇవ్వకుండా ప్రైవేటు వారితో ఇష్యూ చేయించారు. ఈ విషయంపై నిలదీసి అడిగినందుకు 4 సార్లు ఏరియాలు మారుస్తూ ఉన్నారు. తాను ఎవరికైనా నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు ఇవ్వబోతే నేను డిప్యూటీ కమిషనర్ కు, ఏఎంసీకి, ట్యాక్స్ ఇన్స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్లకు నచ్చడం లేదు.తాను పడుతున్న ఈ నరకయాతనను క్షుణ్ణంగా వివరిస్తూ జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ.కర్ణన్ కు ఒక వినతిపత్రం అందజేశారు బిల్ కలెక్టర్ వి.శ్రీశైలం.నిజాయితీగా పనిచేయలేకపోవడం, ఆరోగ్యం క్షీణించడం, వేధింపులు భరింపలేకపోవడంతో తనకు వీఆర్ఎస్ ఇప్పించాలని కమిషనర్ కు తన వినతిపత్రంలో విన్నవించుకున్నారు.అంతే కాకుండా తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, అవన్నీ తాను చూపిస్తానని తెలిపాడు. తాను ఏదైనా ప్రాపర్టీస్ చెక్ చేయడానికి కూడా వెళ్లనీయడం లేదని, నీకెందుకు అవన్నీ మీ టాక్స్ ఇన్స్పెక్టరు చూసుకుంటాడని డిప్యూటీ కమిషనర్ బెదిరిస్తున్నారని ఆయన వాపోయారు. ఒక బిల్ కలెక్టర్ గా తనకు ఆ బాధ్యత ఉంది కదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసి ఖజానాకు లక్షల రూపాయల ఆదాయం రాకుండా వీళ్ళు అడ్డుపడుతున్నారని.. కమర్షియల్ కాంప్లెక్స్ లకు నోటీసులు ఇవ్వడానికి వెళ్తే, డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి ఫోన్ వస్తుందని, అర్జెంట్ గా మేడం ఆఫీసుకు రమ్మని చెప్పిందని చెబుతూ మేడం నిన్ను అక్కడికి వెళ్ళొద్దని చెప్పిందని కిరణ్ అంటూ తనను అడ్డుకుంటున్నారని తన ఆవేదన తెలియజేశారు.మేడం మీరు తప్పు చేస్తున్నారని చెబితే,నీవు అఫ్టాల్ బిల్ కలెక్టర్ వి,ఇలా నాకు ఎదురు చెబుతావా..? నాకు సలహాలు ఇస్తావా..? అని తిడుతూ తనను ఇలా ఏరియాలు మారుస్తున్నారని బిల్ కలెక్టర్ శ్రీశైలం జీహెచ్ఎంసి కమిషనర్ కు తన ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ విజిలెన్స్ సెల్ కి ఆదేశాలు ఇస్తే,తన దగ్గర ఉన్న అన్ని ఆధారాలు, బిల్డింగ్ ఫోటోస్ చూపిస్తానని తెలియజేశారు. ఒకవేళ తాను తప్పు చేస్తే తనపై ఎలాంటి చర్యలైనా తీసుకోమని, వీళ్ళు పెట్టే టార్చర్ భరించడం ఇక తన వల్ల కాదని, ఈ విషయంపై విచారణ జరిపించండి. జీహెచ్ఎంసికి రావలసిన ఆదాయాన్ని కాపాడండి. (పిటీఐ నెంబర్ 1031104981) ఇంటి నెంబర్ 11-7-249 కు సంబంధించిన వాణిజ్య భవనం... కానీ, దాని ప్రస్తుత ఆస్తి పన్ను 36 వేల 9 వందల ఎనిమిది రూపాయలు..



అసలు లెక్క ప్రకారమైతేఇంచుమించుగా 4 లక్షల రూపాయలకు పైమాటే.. కానీ మామూళ్లకు అలవాటు పడి వాణిజ్య భవనం పన్ను పెంచకుండా వారి జేబులు నింపుకుంటున్నారు. ఈ అవమానాలను భరించలేను. తనకు తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ ఇప్పించగలరని తన వినతిపత్రంలో వేడుకున్నారు. సంబంధిత కాపీని జోనల్ కమిషనర్ ఎల్బీనగర్, అడిషనల్ కమిషనర్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్ సెల్ జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం,అన్ని వర్కింగ్ యూనియన్లకు, పాత్రికేయులకు పంపించారు.అలాగే బిల్డింగ్ ఫోటోస్, నోటీసు అకనాల్జ్ మెంట్ కాపీలు కూడా జతచేసినట్లు ఆయన తెలియజేశారు. మరి ఈ విషయంపై జీహెచ్ఎంసి కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి...

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy